

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 02 డిసెంబర్ 2025 - పేజీలు 12


# పంచాయతీల బైఫరిగేషన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కొత్తగా వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి అంశంలోనూ ప్రత్యేక శైలితో ముందుకు సాగుతోంది. రాష్ట్ర పరిపాలన విధానంలో అడుగడుగునా తనదైన ముద్ర వేసుకుంటూ కొత్త రూపురేఖలకు నాంది పలుకుతోంది. ఓవైపు అమరావతి రాజధాని నిర్మాణంలో తలమునకలైన ప్రభుత్వం మరోవైపు కొత్త జిల్లాల అంశాన్ని తెరమీదకు తెచ్చింది. ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే పంచాయతీల బై ఫర్గేషన్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 500 మంది జనాభా ఉన్న తండాలను ఒక పంచాయతీగా గుర్తించాలన్న ప్రతిపాదనను అప్పట్లోనే లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చాయి. 500 జనాభా కలిగిన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాయి. ఆ విధివిధానాలను పునం పరిశీలించి పెద్ద పెద్ద పంచాయతీలను విడగొట్టి కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను విడుదల చేస్తూ 27- 11- 2025న ప్రభుత్వ జీఓ నెంబర్ 97 ను విడుదల చేసింది. దీంతో గుంటూరు జిల్లాలోని ఎంపీడీవోలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రిపోర్టు తయారు చేసే పనిలో బిజీగ అయ్యారు.

- త్వరలో కొలువుతీరనున్న కొత్త పంచాయతీలు
- జీఓ నెంబర్ 97 తో కదిలిన ఎంపీడీఓలు
- కొత్త పంచాయతీల గుర్తింపునకు మార్గదర్శకాలు విడుదల
- స్థానిక సంస్థల ఎన్నికలలోపు గుర్తింపు ప్రక్రియ ముగిసేనా

గుంటూరు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, 18 మండలాలు, 257 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల విభజన లేక దశాబ్దాలు కాలం గడుస్తున్నప్పటికీ వాటిపై ఇప్పటివరకు దృష్టి పెట్టిన ప్రభుత్వాలు లేవు. ఉన్న గ్రామ పంచాయతీలతోనే కష్టంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం పరిపాలనపరమైన వ్యవహారాలను చక్కబెడుతూ వస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజనతో పాటు కొన్ని మేజర్ గ్రామపంచాయతీలను అప్ గ్రేడ్ చేసి నగర పంచాయతీ (మున్సిపాలిటీ) లుగా హోదాను కల్పించింది. అంతటితో ఆ ప్రక్రియ ముగిసిపోయింది. పరిపాలన సౌలభ్యం మేరకు జరిగిన జిల్లాల విభజన, మేజర్ గ్రామపంచాయతీలను మునిసిపాలిటీ

2 లో

**స్థానిక సంస్థల ఎన్నికలలోపు గుర్తింపు ప్రక్రియ ముగిసేనా..**

“రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97 ప్రకారం కొత్త పంచాయతీలు గుర్తింపు ప్రక్రియ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు ముగుస్తుందా లేదా అనేది సందేహంగానే మిగిలిపోతుంది. స్థానిక సంస్థలు ఎన్నికలలోపె కొత్త పంచాయతీల గుర్తింపు ప్రక్రియ ముగిస్తే గుంటూరు జిల్లాలో 257 గ్రామ పంచాయతీలు ఘనంగా మరి కొన్ని గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలన సౌలభ్యం తో పాటు, రాజకీయ పార్టీలకు కొత్త నాయకత్వాన్ని అందించినట్లుగా అవుతుంది. డిసెంబర్ నెల ఆఖరు లోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.”






## యర్రబాలెంలో రూ.50లక్షల విలువైన ఏపీఐఐసీ స్థలం కబ్జా

- కబ్జా స్థలంలో విద్యుత్ మీటరు సైతం బిగింపు
- చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని సిబ్బందికి సూచించిన ఐలా కమిషనర్ రహీమ్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) రక్షణలో ఉండాల్సిన భూమి కబ్జాదారుల పాలైంది. పారిశ్రామికవాడలోని సర్వే నెంబరు 703/1 లో సుమారు రూ. 50లక్షల విలువైన నాలుగు సెంట్లు స్థలంలో గత కొన్నేళ్ల క్రితం ఏపీఐఐసీ అధికారులు తాగునీటి మోటారు షెడ్ నిర్మించారు. కాలక్రమేణా మోటారు షెడ్ నిరుపయోగంగా మారడంతో ఎవరూ పట్టించుకోలేదు. దీంతో షెడ్ స్థలంలో కంపచెట్లు పెరిగిపోయాయి. ఇటీవల ఖాళీ స్థలంలో పెరిగిన కంపచెట్లను నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు తొలగించి శుభ్రం చేశారు. ఈ నేపథ్యంలో కబ్జారాయుళ్ల కన్ను ఆ ఖాళీ స్థలంపై పడింది. అనుకున్నదే తడవుగా కూరగాయల విక్రయ దుకాణం ఏర్పాటు పేరుతో స్థలాన్ని కబ్జా చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గత రెండు

వివరాలు 2లో...

## శ్రీలక్ష్మి నృసింహునికి రూ.5 లక్షల విలువైన కిరీటాలు, కర్ణాభరణాల బహుకరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివార్లకు పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థాన మాజీ ధర్మకర్త వెనిగళ్ళ ఉమా కాంతం, భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు, బంధువులు ఆధ్వర్యంలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో బంగారం పూతతో మూడు కిరీటాలు, 6 కర్ణాభరణాలు తయారు చేయించి బహుకరించారు. సోమవారం ఏకాదశి పర్వదినం కావడంతో స్వామివారికి, అమ్మవార్లకు ధరింపజేసి శాంతి కళ్యాణం నిర్వహించారు. శాంతి కల్యాణంలో ఉమా కాంతం శ్రీమతి భాగ్యలక్ష్మి దంపతులతో పాటు ఆభర ణాల దాతలు వెనిగళ్ళ శివకుమార్ లక్ష్మీ, తిరుపతమ్మ దంపతులు, జొన్నాదుల



2 లో

## జిల్లాలో 2,56,904 మందికి పించన్లు పంపిణీ

**– కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఏ.టి. అగ్రహారం నాగవ లైన్ లో ఝాన్సీ మాతా ఓల్డ్ ఏజ్ హెూమ్ (వృద్ధుల ఆశ్రమం) లో నివసిస్తున్న వయోవృద్ధులను ఆప్యాయంగా పలకరించి పించన్లను అందించారు. జిల్లా కలెక్టర్ వృద్ధుల ఆశ్రమంలో నివసిస్తున్న

వివరాలు 2లో...

## ఆసియాలోనే ప్రసిద్ధిగాంచిన దుగ్గిరాల పసుపు మార్కెట్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఆసియాలోనే ప్రసిద్ధికెక్కిన దుగ్గిరాల పసుపుమార్కెట్ యార్డు అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుంది .రాష్ట్రవ్యాప్తంగా పలు మార్కెట్ యార్డులు ఉన్నప్పటికీ దుగ్గిరాల మార్కెట్ యార్డ్ సాధించిన ప్రగతి నీ. మరే మార్కెట్ యార్డ్ సాధించ లేక పోయినద నడంలో ఎటువంటి అతిశక్తి లేదనిపిస్తుంది . దుగ్గిరాల మార్కెట్ యార్డు పరిధిలోని లంక గ్రామాల రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, పంటను సాగు చేస్తూ నాణ్యమైన పసుపును ఉత్పత్తి చేయడంతో దిగుబడులు కూడా సాధిస్తున్నారు. దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు

2 లో

# ఆసియాలోనే ప్రసిద్ధిగాంచిన దుగ్గిరాల పసుపు మార్కెట్

మొదటి పేజీ తరువాయి



జరిపేందుకు వచ్చే పసుపు అంతర్జాతీయ ప్రమాణాల కు దీటుగా ఉండడంతో ధర పలుకుతుంది. మేలు రకాలను కొనుగోలు చేస్తుండడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి కూడా రైతులు ఇక్కడికి పసుపు ను తెచ్చి అమ్ముకోవడం జరుగుతుంది. తూకాల్లో దగా, ధరల్లో కోతలతో రైతులకు వాతలు ఉండవు. ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా ఇక్కడ పసుపు అమ్మకాలు అనునిత్యం జరుగుతుంటాయి. వేలంపాటల్లో నాణ్యతను బట్టి రైతులకు ధర వస్తుంది. మద్దతు ధరకు మించి రైతులకు బహిరంగ వేలంలో అధిక ధర లభిస్తుంది. రైతులు తమకు నచ్చిన ధరకే పసుపును విక్రయించుకుంటున్నందున అదే రోజు కాటాపైన రైతులకు నగదు చెల్లించడం దుగ్గిరాల మార్కెట్ యార్డ్ ప్రత్యేకతగా నిలిచింది. దుగ్గిరాల పసుపు యార్డులో ఆన్లైన్ ట్రేడింగ్ విధానానికి శ్రీకారం చుట్టడంతో ఆధునిక పరిజ్ఞానంతో కంప్యూటర్లు సౌకర్యం కూడా ఉంది. అనునిత్యం పసుపుతో కళకళలాడే పూర్వ వైభవం కోసం ప్రస్తుతం మార్కెట్ యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు ఆ బాటలో పయనిస్తూ నూతన వరవడికి శ్రీకారం చుట్టనున్నారు. రైతుల వద్దకే నేరుగా వెళ్లి కొనుగోలు చేసేందుకు నూతన పాలకవర్గంతో కలసి సన్నద్ధం అవుతున్నారు. ఈ దిశగా అడుగులు వేయడంతో గత వైభవంను తిరిగి పున పునరుద్ధరించేందుకు సర్వశక్తులు ఉపయోగించి ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నారు. వాస్తవంగా దుగ్గిరాల మార్కెట్ యార్డ్ 1984లో ఏర్పడగా 19 02 నుండి దుగ్గిరాల పసుపు వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తుంది. అప్పట్లో రహదారి వ్యవస్థ సక్రమంగా లేనందున రైల్వే వ్యాగన్ల ద్వారా దేశాలకు ఎగుమతి చేస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు పొంది ఆనాటి నుండి ఈనాటి వరకు పసుపు వ్యాపారం గణనీయంగా పెంచడంతో యార్డు కూడా ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్ల మేరకు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు



ఉన్నతశ్రేణి కార్యదర్శి
జెవి సుబ్బారావు

ఆధ్వర్యంలో ఆ ఆదాయంను సమకూర్చుకోవడంలో సఫలీకృతమైనారు. యార్డులో రైతులకు విశ్రాంతి గదులు మంచినీటి సౌకర్యం ఇతర మౌలిక సౌకర్యాలు కూడా ఉన్నాయి. దుగ్గిరాల మార్కెట్ యార్డుకు మొదటగా కన్నెగంటి సాంబశివరావు చైర్మన్గా వ్యవహరించగా పరుచూరు సుబ్రహ్మణ్యం, వంగా సాంబిరెడ్డి, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, బావిరెడ్డి వెంకటేశ్వర్లు, కొండపనేని చట్టం చౌదరి, కేసనేని శ్రీధర్, కొండూరు ముత్తయ్య, షేక్ బాజీ తదుపరి ఉన్నం ఝాన్సీ రాణి యార్డు చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఎగుమతులు పుష్కలంగా ఉన్నప్పటికీ, పసుపు కు సంబంధించి రీసెర్చ్ సెంటర్ ను ఈనాటికి నెలకొల్పకపోవడం విశేషం. దుగ్గిరాల యార్డులో వర్షమునకు తడిస్తే బెడద లేకుండా తగిన ఏర్పాట్లను యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు ఏర్పాట్లను తీసుకుంటున్నారు. కలగా మిగులుతున్న రీసెర్చ్ సెంటర్‌ను, మేలైన విత్తనాన్ని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించే వంగడాలను శాస్త్రవేత్తలు కనుగొనీ, మరింత దిగుబడులను సాధించే దిశగా ముందుకు పోవలసిన ఆవశ్యకత ఉంది. అదేవిధంగా కర్కుమిన్ శాతం అధికంగా ఉండే విత్తనాలను సృష్టించి దిగుబడులను సాధించి ఎగుమతి దిగుమతిలను పెంచి యార్డుకు మరింత ఆదాయాన్ని సంపాదిం చి. పెట్టె దిశగా యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి జై వి సుబ్బారావు, పాలకవర్గ చైర్మన్ ఝాన్సీ రాణి మరింతగా కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## యర్రబాలెంలో రూ.50లక్షల విలువైన
# ఏపీఐఐసీ స్థలం కబ్జా

మొదటి పేజీ తరువాయి



రోజుల క్రితం ఖాళీ స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభానికి విద్యుత్ మీటరు సైతం బిగించి భూమి పూజ చేశారు. ఈ విషయం తెలుసుకున్న గుంటూరు జోన్ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కమిషనర్ రహీమ్ సోమవారం తన సిబ్బందితో యర్రబాలెం పారిశ్రామిక వాడలోని కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఏపీఐఐసీ స్థలాన్ని కబ్జా చేసే యత్నంలో భాగంగా కబ్జాదారులు విద్యుత్ స్తంభానికి విద్యుత్ మీటరు బిగించినట్లు గుర్తించారు. వెంటనే విద్యుత్ మీటరు ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఫోన్ లో కోరారు. ఖాళీ స్థలంలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి ఆక్రమణకు గురి కాకుండా చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని సిబ్బందికి సూచించారు.

## శ్రీలక్ష్మి నృసింహునికి రూ.5 లక్షల విలువైన కిరీటాలు, కర్ణాభరణాల బహుకరణ

మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వరరావు, రేవతి దంపతులు, మునగాల వెంకట శివ ప్రసాద్, లావణ్య దంపతులు, పడవల షణ్ముఖరావు, భిక్షావతి దంపతులు, జొన్నాదుల ధనుంజయరావు, నీలిమ దంపతులు, వెనిగళ్ళ భవాని ప్రసాద్, బాలాజీ లు కూడా కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి కళ్యాణం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, అర్చకులు నల్లూరి రఘు కళ్యాణం నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అండ్ సహాయ కమిషనర్ కె సునీల్ కుమార్ పర్యవేక్షించారు.

## ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్లలో ఆత్మీయ పర్యటన



**మాచర్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు మాచర్లకు విచ్చేసి, వడ్డెర సామాజిక వర్గాన్ని ఉద్దేశించి ఆత్మీయ పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన వడ్డెర సామాజిక వర్గ ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి ఎలా చేరువవుతున్నాయో పర్యవేక్షించారు. పెన్షన్ కార్యక్రమం ఆత్మీయ పర్యటన అనంతరం, చైర్మన్ ఈశ్వరరావు నిర్వహించిన పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు.ఆలయ దర్శనం పెన్షన్ కార్యక్రమం పూర్తయ్యాక, చైర్మన్ వడ్డెర కాలనీకి చేరుకున్నారు. అక్కడ ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో చైర్మన్‌తో పాటు స్థానిక నాయకులు, కార్పొరేషన్ సభ్యులు మరియు వడ్డెర సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెరా దుర్గారావు, జనసేన పట్టణ నాయకులు ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు ,బిజెపి ఓర్చు కాంతి కుమార్, టిడిపి నాయకులు మంజుల వెంకటేశ్వర్లు , దేరంగుల దాసరయ్య ,బండారు శీను, కొమెరా శివ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమజంట కాలువలో దూకి ఆత్మహత్య?



**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల మండలం లింగాపురం కాలనీ వద్ద బొంబాయి కంపెనీ బ్రిడ్జి పై నుంచి ఓ ప్రేమజంట కాలువలో దూకిన ఘటన ప్రాంతంలో కలకలం రేపింది. ప్రేమ వ్యవహారంలో ఇద్దరు తీవ్ర మనోవేదనకు గురై నాగార్జునసాగర్ కుడి కాలువలో దూకినట్టు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. గల్లంతైనవారి వివరాలు దాసరి శ్రీలక్ష్మి (వయసు 22), వీర్ల గోవర్ధన్ యాదవ్ (వయసు 20) దాసరి శ్రీలక్ష్మి మృతదేహం పెద్దకాలువలో పోలీసులకు, స్థానికులకు దొరికింది. వీర్ల గోవర్ధన్ కోసం గాలింపు ఇంకా కొనసాగుతోంది. పోలీసులు, బృందాలు కాలువ దిశగా శోధిస్తున్నారు. ఈ సంఘటనతో లింగాపురం ప్రాంతంలో తీవ్ర విషాదకర వాతావరణం నెలకొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో 2,56,904 మందికి పించన్లు పంపిణీ



వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను అందిస్తుంద న్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛను దారులకు రూ. 111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జిల్లా మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862., గీతకార్మికులు 443., మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,614., కళాకారులు 77., డప్పు కళాకారులు 854., దివ్యాంగులు 24,835., వైద్య సంబంధిత పింఛనుదారులు 1667., సైనిక సంక్షేమం 28., అభయహస్తం 3,994., అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల బైఫరిగేషన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

హోదా కల్పించడంతో పరిపాలన సౌలభ్యం ఏర్పడింది. ఈ విధానంతో క్షేత్రస్థాయిలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడంతో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడంలోనూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పించడంలోనూ అధికారులు సఫలీకృతులు అవుతున్నారు.

### ప్రజలకు మరింత చేరువయ్యేందుకే కొత్త గ్రామపంచాయతీల గుర్తింపు...

ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు వేగవంతమైన పరిపాలనతో అభివృద్ధి సాధించేందుకే కొత్త గ్రామపంచాయతీ గుర్తింపు ప్రక్రియకు ప్రభుత్వం నాంది పలికినట్లుగా తెలుస్తోంది. గత ప్రభుత్వం జిల్లాల విభజనతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను నగర పంచాయతీలుగా గుర్తించి కొంతమేరకు ప్రభుత్వానికి ప్రజలను చేరువచేసింది. అదేవిధంగా కూటమి ప్రభుత్వం మేజర్ గ్రామపంచాయతీలుగా ఉన్న వాటిని, గ్రామపంచాయతీలకు, రెవిన్యూ గ్రామాలకు హంబ్లెట్స్ ( ఒకే గ్రామపంచాయతీ పరిధిలో రెండు మూడు గ్రామాలు ఉండడం/ ఆ గ్రామాలు కూడా దూరంగా ఉండడం లాంటివి) గా ఉన్న వాటిని వాటికున్న అర్హత మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి గ్రామపంచాయతీనిగా నామకరణం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.




### కొత్త గ్రామపంచాయతీలకు మార్గదర్శకాలు ఇవే...

ఏదైనా ఒక గ్రామ పంచాయతీని గుర్తించాలి అంటే కనీసం 500 మంది జనాభా కలిగి ఉండాలి. అంతకుమించి ఉన్న గ్రామపంచాయతీలను విడగొట్టే అవకాశం లేకపోలేదు. చేబ్రోలు మండలంలోని సేకూరు సెల పాడు గ్రామాలు పక్కపక్కనే ఉన్నప్పటికీ మేజర్ పంచాయతీగా ఉంది. ఆ విధంగా ఆ రెండు గ్రామాలకు ఒక్కొక్క గ్రామపంచాయతీ చొప్పున నమోదు చేసి అవకాశం ఉంటుంది. ఈ విధానంతో కొత్త గ్రామపంచాయతీకి కొత్త పాలకవర్గం వచ్చే అవకాశం ఉంటుంది. అదేవిధంగా అలా పెట్టి కొట్టే గ్రామపంచాయతీలు సంబంధించిన రెవిన్యూ సర్వే నంబర్లు, గ్రామ పంచాయతీల బౌండరీస్, గ్రామాల మధ్యలో ఉన్న దూరం, ఆయా గ్రామ పంచాయతీలో ఉన్న జనాభా సంఖ్య, మేజర్ గ్రామపంచాయతీలు అనుమతిస్తూ తీర్మానాలు, ఒకవేళ గ్రామ పాలకవర్గం లేకపోతే స్పెషలాఫీసర్ తో ద్వారా గ్రామసభల నిర్వహణ ద్వారా తీర్మానాలు లాంటి సవివరమైన అదనపు వివరాలతో 15 రోజుల వ్యవధిలో జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ పరిశీలించిన తర్వాతనే పంచాయతీల పేర్లకై కసరత్తు ముగిసిన అనంతరం కొంత పంచాయతీలు వచ్చే అవకాశం ఉంటుంది.

### 10రోజుల్లోగా వివరాలు ఇవ్వాలని ఎంపీడీఓలను ఆదేశించాం

**– డిపిఓ సాయికుమార్**

రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 97 ను ఈనెల 27వ తేదీన విడుదల చేసినప్పటికీ మాకు రెండు రోజుల క్రితమే కమిషనరేట్ నుండి పూర్తి సమాచారం వచ్చిందని, కొత్త గ్రామ పంచాయతీల గుర్తింపునకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను 10 రోజుల్లోగా అందజేయాలని ప్రొఫార్మాను రెడీ చేసి జిల్లాలోని అందరు ఎంపీడీఓలకు సందేశాలు పంపించడం జరిగిందని డిపిఓ సాయికుమార్ నీటి దినపత్రిక సూర్య ప్రతినిధితో చెప్పారు. ఆ సమాచారం వచ్చింది వెంటనే పూనం కూలంకషంగా పరిశీలించి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో తెచ్చే నివేదిక ప్రకారమే కొత్త గ్రామపంచాయతీలపై ఒక నిర్ధారణకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. గ్రామపంచాయతీ విభజన జరిగి ఏళ్లు గడుస్తుండడంతో కొత్త గ్రామపంచాయతీలు ఎక్కువగానే నమోదు అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

**-ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు.

**వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి**

దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.



అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరితగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## హెచ్.ఐ.వి.పరీక్ష చేయించుకోండి.. సురక్షితంగా, ఆనందంగా జీవించండి..!




**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి.పరీక్ష చేయించుకుని ఎటువంటి అపోహలు లేక సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలో ఉందన్నారు. ఆరోగ్యమే మహా భాగమని పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినంను "హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకోండి - సమాచారం కలిగి ఉండండి - సురక్షితంగా ఉండండి" అనే నినాదంతో ఈ ఏడాది నిర్వహిస్తున్నారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ అంటు వ్యాధికాదని వాటికి గురైన వారిపట్ల వివక్ష అవసరం లేదన్నారు. జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (పీహెచ్ సి ఎస్) , 47 పట్టణ ఆరోగ్య కేంద్రాలలో (యూపీ హెచ్ సి ఎస్ ) ప్రజలకు ఉచిత హెచ్.ఐ.వి. పరీక్షలు, సూచనలు ఇచ్చేందుకు 10 హెచ్.ఐ.వి కౌన్సిలింగ్, పరీక్షా కేంద్రాలు, హెచ్.ఐ.వి. తో జీవించే వారికి ప్రభుత్వం ఏ.ఆర్.టి. పెన్షన్ రూ.4 వేలు చొప్పున 2,634 మందికి అందజేస్తున్నామని తెలిపారు. గుంటూరు జిల్లాలో 2017 - 2025 (అక్టోబర్ వరకు) 12,27,289 మంది స్వచ్ఛందంగా హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోగా ... 11,476 మందికి హెచ్.ఐ.వి. సోకినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. వీరిలో 11,199 మంది సాధారణ ప్రజలు, 277 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వైద్యులు హరిప్రసాద్‌కు ఐఎంఏ నివాళి

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైద్యులు గోగినేని హరిప్రసాద్ జయంతి స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ గవిని రవి శంకరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ అఖిలేష్ మాట్లాడుతూ తెనాలి పరిసర ప్రాంత ప్రజలకు హరిప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు. హరిప్రసాద్ చిత్రపటానికి పలువురు వైద్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కొమ్మినేని రమేష్ బాబు, కె అనిల్ కుమార్, జే వి సుబ్బారావు, కె శ్రీనివాసరావు, జి నరసింహారావు, ఎంవి సత్యనారాయణ, జి సాంబశివరావు, వి విశ్వమోహనరావు, కోటి నాగయ్య, వి శేషగిరిరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## అమృత ఫర్నిచర్స్ నూతన షోరూమ్ ప్రారంభంబించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ "అమృత ఫర్నిచర్స్" నూతన బ్రాంచ్ సోమవారం ఘనంగా ప్రారంభించబ డింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేటలో నూతన వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం పట్టణ అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు సంకేతం. అమృత ఫర్నిచర్స్ వంటి ప్రముఖ బ్రాండ్ ఇక్కడ షోరూమ్ ప్రారంభించడం పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశాన్ని కల్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పెదవడ్లపూడిలో సామూహిక భగవద్గీత పారాయణం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో గీతా జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సామూహిక భగవద్గీత పారాయణం నిర్వహించారు. 50 మంది మహిళ భక్తులు పాల్గొని పారాయణం చేశారు. అనంతరం మందిరం ప్రతినిధి పాతూరి సుధారాణి మాట్లాడారు. కృష్ణం వందే జగద్గురుమ్ అన్నారని, అర్జునుని ద్వారా కృష్ణుడు మానవాళికి భగవద్గీత అందించారన్నారు. గ్రంథాలు మునులు, ఋషులు రాసినవి అని, భగవద్గీత మాత్రం కృష్ణ భగవానుని నోటి నుండి ప్రపంచం మొత్తం సుఖశాంతులతో ఉండాలని ఇచ్చిన సందేశమన్నారు. మందిరం నిర్వాహకులు శ్రీనివాసరావు, రాధిక దంపతులు, పలువురు సాయి భక్త బృందం ప్రతినిధులు పాల్గొన్నారు. మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం పర్యవేక్షించారు.

# అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

**- రూ.27 లక్షల సొత్తు స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గృహాల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను గుంటూరు నేర విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి దొంగ సొత్తు కొనుగోలు చేసిన మరొక వ్యక్తిని కూడా కటకటాల వెనక్కి పంపించారు. అగంతకుల నుంచి సుమారు రూ.27 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎస్పీ మాటల్లోనే.. నవంబర్ 8వ తేదీన లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సంపత్ నగర్ మెయిన్ రోడ్డులో నివాసం ఉంటున్న అవ్వారు. వెంకటప్పయ్య శాస్త్రి తమ ఇంటికి తాళం వేసి తిరుపతికి వెళ్లినారు. తిరిగి 12 వ తేదీన ఇంటికి వచ్చి పరిశీలించగా మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నవనీ, లోనికి వెళ్లి చూస్తే గుర్తు తెలియని దొంగలు బీరువా పగలగొట్టి 152 గ్రాములు ఆభరణాలు దోచుకు వెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా నేర విభాగం డిఎస్పీ మధుసూదన్రావు ని ఆదేశించడం జరిగింది. లాలాపేట సిఐ శివప్రసాద్ ని వారికి సహకారం అందించవలసినదిగా సూచించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పాత నేరస్తుల కదలికలపై పటిష్ట నిఘా ఉంచి, దొంగల కోసం దర్యాప్తు చేపట్టినారు. ఈ దర్యాప్తులో 1) చిల్లర.సురేష్, తూర్పు బజారు, గోరంట్ల, గుంటూరు. 2.కాజా. నాగ వీర భాస్కరరావు, గంగానమ్మ గుడి పక్కన, రామలింగేశ్వర నగర్, విజయవాడ. అను ఇద్దరు వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. వారి కదలికలపై నిఘా పెట్టి లాలాపేట మార్కెట్ సెంటర్ లో సంచరిస్తున్నారు అని వచ్చిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినారు. మొత్తం 4 కేసుల్లో దొంగతనం చేసిన సుమారు రూ.26.50 లక్షల విలువైన 227 గ్రాముల బంగారు ఆభరణాలు, 182 గ్రాముల వెండి ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు ప్రస్తుత దొంగతనంతో పాటు లాలాపేట (30.06.2025), నగరంపాలెం (20.06.2025) మరియు పట్టాభిపురం (17.10.2025) పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఒక్కో దొంగతనానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ కేసులో నిందితులు దొంగతనం చేసిన 152 గ్రాముల మొత్తం బంగారాన్ని రికవరీ చేయడంతో పాటు మిగిలిన మూడు దొంగతనాల్లో 75 గ్రాముల బంగారు మరియు 182 గ్రాముల సిల్వర్ ఆభరణాలను కూడా రికవరీ చేయడం జరిగింది. దొంగల వద్ద నుండి .26.50 లక్షల విలువైన 227 గ్రాముల బంగారు మరియు 182 గ్రాముల వెండి ఆభరణాలు రికవరీ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ దొంగతనాల కేసులను ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన సిసిఎస్ డిఎస్పి మధుసూదన్ రావుని, సిసిఎస్ సిఐ ఆర్.ఎన్ కిషోర్ కుమార్, లాలాపేట సిఐ శివప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రాములుని, వారి సిబ్బంది ఏఎస్ఐ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్ళు పీటర్ రాజు, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు లను గౌరవ ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం వేగవంతం కావాలి

**- ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అందిన ఆర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోగల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ పై సమీక్షిస్తూ ప్రతీ శాఖకు అందుతున్న అర్జీల పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. మొత్తం స్వీకరించిన అర్జీలు, పరిష్కరించి న అర్జీలు, పరిష్కరించాల్సిన అర్జీలుపై పక్కా సమాచారం ఉండాలని ఆదేశించారు. ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలలో ఇంకా చూడాల్సిన అర్జీలు ఎన్ని ఉన్నాయి, ఎందుకు జాప్యం జరిగిందో స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు. కొన్ని సమస్యలు మరల వస్తున్నాయని (రీ ఓపెన్), వాటికి స్పష్టమైన పరిష్కారం చూపకపోవడం వలన అలా జరుగుతున్నాయని భావించాల్సి ఉంటుందని చెప్పారు. మరల వచ్చిన అర్జీలలో పెండింగ్ ఉండటానికి కారణాలు వివరణాత్మకంగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి అర్జీ పై ఆడిట్ పక్కాగా జరగాలని అన్నారు.

## పి.జి.ఆర్.ఎస్ లో అందిన కొన్ని అర్జీలు...

గుంటూరు నగరపాలెంకు చెందిన బి.సౌజన్య డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పోస్టు ఫలితాలు త్వరగా విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆర్జీని సమర్పించారు. గుంటూరు మారుతి నగర్ కు చెందిన కె.రమణయ్య పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన మారుపూడి భూషణ చౌదరి తనకు రహదారులు భవనాల శాఖ నుండి రావలసిన నష్టపరిహారాన్ని ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.ప్రత్తిపాడు మండలం పెద గొట్టిపాడుకు చెందిన ఎన్.రాజేష్ వినతి పత్రం సమర్పిస్తూ వర్షాలు కురిసే సమయంలో మురుగు కాలువలలో నీరు ఇళ్లలోకి వస్తుందని, దీనికి తగిన పరిష్కారం ఇప్పుడే చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

### శాఖల వారీగా, మండలాల వారీగా విశ్లేషణ..

ఎక్కువ సంఖ్యలో సమస్యల పరిష్కారానికి అందుతున్న అర్జీలు ఆధారంగా శాఖలు వారిగా, మండలాల వారీగా విశ్లేషణ చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆయా శాఖలు, మండలాల్లోనే ఎక్కువ సమస్యలు రావడానికి కారణాలు, సంబంధిత శాఖలు, మండలాల పనితీరు విశ్లేషణ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. శాఖల్లో పనితీరు మెరుగు పరచుకుని సమస్యల పరిష్కారంలో ముందంజ వేయాలని పేర్కొన్నారు.

ఫిరంగిపురం మండలం గరుడాచల పాలెంకు చెందిన గాజుల శ్రీనివాస రావు వినతి పత్రం సమర్పిస్తూ పెండ్లి సర్టిఫికెట్ ఇప్పించాల్సిందిగా కోరారు. తాడికొండ మండలం లామ్ కు చెందిన షేక్ సలీం మండల సర్వేయర్ జారీ చేసిన ధృవీకరణ పత్రం ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ ఆర్జీని సమర్పించారు. గుంటూరు నగరంపాలెంకు చెందిన జీ.జఅగన్నాథ రావు తన భూమిని కొంత ఆక్రమణలు చేశారని, దానిని తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నిరుల కళాశాల ఆధ్వర్యంలో సేవా శిబిరం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విజ్ఞాన్ నిరుల మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చిన పలకలూరు గ్రామంలో వారం రోజుల పాటు కొనసాగానున్న ప్రత్యేక సేవా శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చినపలకలూరు సచివాలయం కార్యదర్శి విజయశ్రీ, సిబ్బంది బృందంతో కలిసి హాజరై, విద్యార్థులకు సహకరించనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో %చీూా% విద్యార్థులు ముందుండటం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ శిబిరం మొదటి రోజు సమాజ అవగాహన దినంగా నిర్వహించబడింది. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామాన్ని ప్రాంతాల వారీగా సందర్శించి వారి ప్రాధాన్యత, లక్ష్యాలు గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం, విద్యపై చర్చలు సాగించారు. పిల్లల్లో పరిశు భ్ర అలవాట్లపై ఆసక్తి రేకెత్తించే ఆటలు నిర్వహించారు. గ్రామస్తులు విద్యార్థుల సేవాభావాన్ని అభినందిస్తూ, కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించనున్నట్టు తెలిపారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ హెచ్. భవాని ఈ కార్యక్రమానికి సమన్వయ కర్త గా వ్యవహరిస్తున్నారు.

## పి.జి.ఆర్.ఎస్‌లో నేత్ర వైద్య సేవలు అందించిన సుదర్శిని

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్) లో సోమవారం సుదర్శిని కంటి ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందించింది. సుదర్శిని కంటి ఆసుపత్రి మొబైల్ కంటి వైద్య శాల – " విజన్ ఆన్ వీల్స్" ను జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు నేత్ర కంటి వైద్యశాల సేవలను వినియోగించుకున్నారు. ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరంలో అన్నీ రకాల కంటి పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందించడం



జరుగుతుంది. అవసరమైన అర్హులైన నిరుపేదలకు ఉచితంగా ఆపరేషనులను కొత్తపేట సుదర్శని కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు రాజేష్ గణేశుని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శని కంటి ఆసుపత్రి వైద్యులు డా.దుర్గా చైతన్య, డా.అదితి, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇద్దరికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కారుణ్య నియామకాలలో భాగంగా ఇద్దరు అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అందజేశారు. నాగ హేమంత్ కు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ గాను, జి. నాగ సురేష్ కు రెవెన్యూ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా కారుణ్య నియామకాల కింద జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందించారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలి

**– బీజేపీజిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారికి వినతి పత్రం అందజేశారు.గుంటూరు జిల్లాలో మొత్తం 74 సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని అందులో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. రుచికరమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ కు తెలియజేశారు. తర్వాత మీడియా సమావేశంలో తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు మెరుగుపరచాలని విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా సిబ్బంది కొరత కూడా పరిష్కరించాలని అన్నారు. గుంటూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డి. దారా అంబేద్కర్ మాట్లాడుతూ రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలి, అలాగే హాస్టల్స్ అన్నిటిని అనుసంధానం చేసే లాగా ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్, ప్రధాన కార్యదర్శి మహా లక్ష్మయ్య, అబ్దుల్ ఖుర్దస్, ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు దత్త ప్రసాద్ కటారి, నాగలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 4న మాలపల్లి నవలా దినోత్సవం

**- మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్**



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, మాలపల్లి నవలా రచయిత కీ.శే. ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతి రోజును మాలపల్లి నవలా దినోత్సవంగా నిర్వహించాలని అమరావతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నిర్ణయించిందని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. ఈనెల 1వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో డొక్కా మాణిక్య వరప్రసాద్ తో పాటు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, గుంటూరు రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ 1922లోనే ఆనాటి ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అసమానతలను ప్రతిబింబించే విధంగా మాలపల్లి నవలను ఉన్నవ లక్ష్మీనారాయణ రచించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలోపేతం చేశారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 1922లోనే ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీ బాయమ్మ దంపతులు మహిళా విద్యను ప్రోత్సహించడానికి ప్రధానంగా బలహీన వర్గాల వారికి ఉచితంగా భోజన, వసతితో కూడిన విద్యను అందిస్తుందన్నారు. డిసెంబర్ 4న శ్రీ శారదానికేతనములో ఉన్నవ లక్ష్మీనారాయణ 148వ జయంతి సందర్భంగా జరిగే మాలపల్లి నవలా దినోత్సవ సభకు ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రముఖ సంపాదకులు వివిఐటి పబ్లికేషన్ విభాగ సమన్వయ కర్త మోదుగుల రవికృష్ణ తదితరులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి మాట్లాడారు.

# గ్రామాల్లో పెన్షన్ ను పంపిణీ

## - సర్పంచ్ సుధారాణి, మాజీ ఏఎంసి చైర్మన్ ముత్తయ్య



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని శృంగారపురం, పెద కొండూరు గ్రామాల్లో సోమవారం ప్రజాప్రతినిధులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేశారు. గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షురాలు కె సనేని శ్రీ అనిత, గ్రామ సర్పంచ్ కొండూరు సుధారాణి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొండూరు ముత్తయ్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మొవ్వ చంద్రం, ఎలవర్తి అంకమయ్య, పంచాయతీ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అలీ నగర్లో పెన్షన్ పంపిణీ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని అలీ నగర్లో సయ్యద్ బిబి కి సి కె డి యు పెన్షన్ 10,000 రూపాయలను అందజేశారు. ఏఎంసి చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, జున్నుఖాన్, నక్క చిరంజీవి, పి.హర్ష, తదితరులు పాల్గొని అందజేశారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## - శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 09వ వార్డు, 10వ వార్డులకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# పేదల పార్టీ కూటమి ప్రభుత్వం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** బడుగు,బలహీన వర్గాల పేదల పార్టీ కూటమి ప్రభుత్వం అని మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు, కాశిపాడు వివిధ గ్రామాలలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనాటి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అంచలంచెలుగా నెరవేరుస్తూ పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం ఆంజనేయులు, చెన్నుపాటి బుల్లిబాబు, మల్లెల మోహనరావు, మల్లెల నర్సయ్య, షేక్ ముంతాజు, షేక్ అజ్మల్లా, బాలు, అప్పారావు, శివయ్య, జంగాల ప్రసాద్, కల్లం సుందరామిరెడ్డి, జొన్నవరపు కోటిరెడ్డి, కొల్లి వెంకటరెడ్డి, గుత్తికొండ ఆంజనేయ రెడ్డి, రావుల అనిల్ నాగిళ్లమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3వ తేదీన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ జిల్లాకు రాక

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఇరవై సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ఈ నెల మూడో తేదీన జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 3వ తేదీ రాత్రి జిల్లాకు చేరుకుంటారని చెప్పారు. 4వ తేది ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు ఆరోగ్యం, విద్యా రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు పురోగతి., అమృత్ అమలు స్థితి, జల్ జీవన్ మిషన్ పురోగతి, పి.యం సూర్యఘర్, కుసుమ్ పథకాలను సమీక్షిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 01.00 గంటకు ప్రెస్ మీట్ నిర్వహణ అనంతరం బయలుదేరి విజయవాడకు వెళతారని చెప్పారు.

# కూటమి ప్రభుత్వం 18 నెలల్లో పింఛన్ల పంపిణీ రికార్డు సృష్టించాం

- 3 లక్షల మంది అర్హులైన వారికి పింఛన్లు ఎగ్గొట్టిన చరిత్ర జగన్‌ది
- దేశంలోనే నెంబర్-1గా సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఏపీ
- వినుకొండ పట్టణం, ప్రతి పల్లెకు కుళాయి ద్వారా రక్షిత మంచినీరు
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 18నెలల కాలంలో పింఛన్ల పంపిణీలో రికార్డులు సృష్టించింది, దేశంలోనే సంక్షేమ పథకాల అమల్లో ఏపీని నెంబర్-1స్థానంలో నిలిపిందన్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. అయిదేళ్ల పాలనలో 3లక్షల మంది అర్హులైన వారికి పింఛన్లు ఎగ్గొట్టడం జగన్ చరిత్ర అయితే, 63.25లక్షలమంది పింఛన్లు ఇస్తూ కూడా అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం చేయాలన్నది చంద్రబాబు సంకల్పం అన్నారు. వినుకొండ నియోజక వర్గంలో బొల్లాపల్లి మండలం వడ్డెంగుంటలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛను సొమ్ము మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ గారు మాట్లాడుతూ "ప్రజలకు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. 1వ తేదీన ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య 90శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు.

### మరో 3 నెలల్లో ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు

ఈ సందర్భంగా మరో 3 నెలల్లో ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వబోతుందని, అందుకు ముందు గా రేషన్ కార్డులు జారీ చేస్తోందని తెలిపారు చీఫ్‌విప్ జీవీ. అర్హులైన ప్రతిఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి ఏటా రూ.33వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నామని, గడిచిన 18నెలల్లో 50వేల 763కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం వెచ్చించామన్నారు. గతంలో ఒక్క నెల లేకున్నా పింఛన్ ఇచ్చే వారు కాదని, ఇ ప్పుడు 3నెలలకోసారి తీసుకుని వెసులుబాటు కల్పించామన్నారు.

### విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ, ప్రతిఊరిలో విలేజ్ క్లీనిక్ ఏర్పాటు విద్యవైద్యంపై తమ ప్రాధాన్యతకు నిదర్శనంగా పేర్కొన్నారు చీఫ్‌విప్ జీవీ. అన్ని ప్రభుత్వ బడుల్లో కావాల్సినంత మంది టీచర్లను పెట్టిన కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దు తున్న మంత్రి లోకేష్ కృషిని అభినందిస్తున్నారని అన్నారు. స్థానికంగా రూ36 లక్షలతో హెల్త్ క్లీనిక్ కూడా ప్రారంభించడం కూడా సంతోషంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్పత్రుల్ల జ్వరం బిళ్లలు దొరకని దుస్థితి నుంచి ఇప్పుడు అన్నీ మార్చుతున్నట్లు తెలిపారు.

### గుంతలు పూడ్చని దుస్థితి నుంచి కొత్తరోడ్లు

గత ప్రభుత్వంలో రోడ్లపై గుంతలు పూడ్చడానికి కూడా నిధులు ఇవ్వలేదని, కూటమిప్రభుత్వం రాగానే 20వేల కి.మీ. రోడ్లు బాగు చేయడం తమ పనితీరుకి నిదర్శనంగా చెప్పారు చీఫ్‌విప్ జీవీ. తాము 18ఏళ్ల క్రిత కలవల చెరువు రోడ్ వేస్తే వైకాపా అయిదేళ్లలో గుంతలు కూడా పట్టించు కోలేదని, ఇప్పుడు మళ్లీ తామే కొత్త రోడ్ వేస్తున్నామన్నారు. గాంధీనగర్ సంఘం నుంచి పలుకూరు వరకు 4.5 కోట్లతో రోడ్ వేసేందుకు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించా మన్నారు. బొల్లాపల్లి మండలం కారంపూడి, దుర్గి ఆర్ అండ్ బీ రోడ్ కోసం కూడా రూ.5కోట్ల నిధులు తీసుకొచ్చామని, ఇలా ఎక్కడ అవసరం ఉంటే ఎక్కడ తప్పక ప్రభుత్వం తరఫున రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు.

### అవగాహనతోనే ఎయిడ్స్‌పై పోరాటం

పింఛన్ల పంపిణీ అనంతరం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కూడా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఈ విషయంలో అవగాహనతో అంతా పోరాటం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం తరఫున హెచ్ఐవీ నిర్ధరణ పరీక్షలు, ఏఆర్టీ మందులు ఉచితంగానే అందిస్తున్నామని, వాటితో పాటు పౌష్టి కాహారం ద్వారా బాధితులు దీర్ఘకాలం బతికే అవకాశం ఉందన్నారు. యువత ఆ బారిన పడకుం డా ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.

### రూ.210 కోట్లతో వినుకొండ శాశ్వత మంచినీటి పథకం

2019లో వినుకొండకు తీసుకుని వచ్చిన మంచినీటి పథకాన్ని పూర్తి చేయకుండా గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని వాపోయిన చీఫ్‌విప్ జీవీ ఫలితంగానే నాడు తెచ్చిన 161 కోట్ల కేటాయింపు లు మురిగిపోయాయన్నా రు. మళ్లీ చంద్రబాబు, మంత్రి నారాయణ సహకారంతో రూ.210 కోట్లు నిధులు తెచ్చామని త్వరలో వినుకొండ పట్టణం దాహార్తి తీర్చుతామన్నారు. వినుకొండ శాశ్వత మంచినీటి పథకం, గ్రామీణ మంచినీటి పథకం అన్నీ పూర్తి చేసి ప్రతి ఇంటికి రక్షిత మం చి నీరు అందిస్తామన్నారు.



# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాల

- 5న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- సచివాలయ ఉద్యోగులు రోజువారీ లక్ష్యాలతో పని చేయాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (ఎం.పి.టి.యం) ను ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, గ్రామ వార్డు సచివాలయల సేవలు, ఇళ్ళ నిర్మాణం, మద్దతు ధరకు ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం డిసెంబరు 5 వ తేదిన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించేందుకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఏర్పాట్లును పూర్తి స్థాయిలో సిద్ధం చేసేలా విద్యాశాఖ అధికారులు, మండలస్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని వివరించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పట్టణాల్లో, గ్రామాల్లో పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తాగు నీటిని పూర్తి స్థాయిలో క్లోరినేషన్ , ట్యాంక్ క్లీనింగ్, రక్షిత నీటిని సరఫరా చేయటం ద్వారా కీటకజనిత వ్యాధులు అరికట్టవచ్చన్నారు. సచివాలయ పరిధిలో ప్రజల ప్రాథమిక వ్యక్తిగత అవసరాలు, గ్రామంలోని రోడ్లు, నీటి సౌకర్యం, పారిశుధ్యం నిర్వహణ తదితర అవసరాలను అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ సచివాలయ ఉద్యోగులు నిర్దేశించిన ఫార్మేట్ లో సేకరించేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సర్వేలు నూరుశాతం పూర్తి అయ్యేలా సచివాలయ ఉద్యోగులకు రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించి అత్యంత ప్రాధాన్యతతో కమిషనర్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలన్నారు. ఉగాది నాటికి ప్రారంభించటానికి జిల్లాలో రూఫ్ పూర్తి అయినవి 5470, రూఫ్ లెవల్ స్థాయిలో ఉన్న 9,100 ఇళ్ళ పనులను 2026 మార్చి 31 నాటికి పూర్తి అయ్యేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో పూర్తిచేసిన పనులకు, బిల్లుల మంజూరుకు ఉన్న తేడాలను పరిశీలించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

మద్దతు ధరకు ధ్యాన్యం కొనుగోలకు సేకరించిన ధాన్యంను ఆరు గంటల్లోనే రైస్ మిల్లులలో రైతులకు అక్నాలెడ్జ్మెంట్ ఇచ్చేలా తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో మిల్లుల వద్ద పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు సంక్షేమ హాస్టల్స్ లోని మౌళిక సౌకర్యాలను మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రతి నెల క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విజిబుల్ క్లీనింగ్ గా తీర్చిదిద్దటానికి ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయటానికి ఎంపీడీవోలు ప్రతిపాదనలు అందించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి ఒక చెరువును వెంగళాయపాలెం చెరువుగా తీర్చిదిద్దటానికి ప్రతిపాదనలు వెంటనే అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, హౌసింగ్ పిడి ప్రసాదు, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, డీపీఓ సాయికుమార్, డీఈఓ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు స్థల పరిశీలన, చేసిన - శాసనసభ్యులు యరపతినేని



పిడుగురాళ్ల యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో త్వరలో గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలో జరుగనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేదిక కోసం పిడు గురాళ్ల పట్టణంలోని జాన పాడు రోడ్డు నందు, మన్నెం పుల్లా రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్థలాన్ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ కమిటీ వారు పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా నందు విలేకరులతో మాట్లాడుతూ.. జానపాడు రోడ్డు లోని శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఈనెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరుగుతుందన్నారు. ఏడు సంవత్సరాల తర్వాత పిడుగురాళ్లలో కన్నుల పండుగ ఆ దేవదేవుని కళ్యాణం మరలా జరగనుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పల్నాడు ప్రాంతం, గురజాల నియోజకవర్గం లోని అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ కళ్యాణాన్ని పెద్ద ఎత్తున కన్నుల పండుగ జరపటానికి నిర్ణయించడం జరిగిందన్నారు. టీటీడీ అధికారులు వారికి కావలసిన వసతి ఏర్పాట్లను, పరిశీలించారని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం తొ స్వామి వారి కళ్యాణం జరగనుందన్నారు. నియోజకవర్గం నుంచి 25 వేల మంది దాకా పాల్గొననున్నారని, పేర్లు తీసుకొని అందరికీ ఎంట్రీ పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వామివారి కల్యాణం కొరకు అడిగిన వెంటనే తిరుమల తిరుపతిదేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడుఅంగీకరించినందుకు గురజాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పట్టణ శాలివాహన కుమ్మర్ల సంఘం అధ్యక్షులుగా

## - జమ్మిశెట్టి రామకృష్ణ నియామకం



పిడుగురాళ్ల శాలివాహన కుమ్మర్ల సంఘం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణం లో శాలివాహన కుమ్మర్ల సంఘం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శివ టెంట్ హౌస్ నందు ఈరోజు శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా జమ్మిశెట్టి రామకృష్ణ , ప్రధానకార్యదర్శి రాజవరపు రాఘవేంద్రరావు, కోశాధికారి చీరాల వెంకటేశ్వర్లు, మీడియా కన్వీనర్ నడికుడి వెంకటేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శాత్రాసుపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గా మొగిలిచర్ల కోటేశ్వరరావు, సిరికొండ శేషగిరిరావు, మద్దిగుంట్ల శివశంకర్, దొంతుల శ్రీనివాసరావు, చల్లగిరి సాంబయ్య, మద్దిగుంట్ల కోటేశ్వరరావు,ఇల్లూరి కోటేశ్వరరావు,కార్యనిర్వాహణ కార్యదర్శిలు గా గుమ్మడిదల సైదులు,బాడిశా కోటయ్య,తోగటి రామకృష్ణ,నారాయపురం వీరయ్య,కార్యవర్గ సభ్యులు గా గుమ్మడిదల నారాయణ,యడవల్లి వెంకటనారాయణ,తోగటి గోపీచంద్,నడికుడి ముక్కటేశ్వరావులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జమ్మిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు పట్టణ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన కుమ్మర శాలివాహన సంఘం పెద్దలకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని సంఘం అభివృద్ధికీ తమవంతు కృషి చేస్తానని తెలిపారు.ఇవే కాకుండా రానున్న రోజుల్లో ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా సంఘం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఇంటి వద్దకే పెన్షన్



**తాడికొండ న్యూస్ :**కూటమి ప్రభుత్వంలో ప్రతి పెన్షన్ దారుడికి ఒకటో తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ అందజేస్తున్నామని,అది కూడా వృద్ధులకు ,వికలాంగులకు,ఒంటరి మహిళలకు, ఇంకా పలు రకాల పెన్షన్స్ ను గత ప్రభుత్వంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువగా ఇస్తూ ఒకటవ తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం నారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను తాడికొండ శివారు గ్రామం బడే పురంలో లబ్ధిదారులకు ఇండ్ల వద్దకే వెళ్లి పలు రకాల పింఛన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ: మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ప్రతి నెల 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం, పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనలతో గారపాడు గ్రామంలో పింఛన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొని పింఛన్లు పంపిణి చేసారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం ఆనందంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పింఛన్ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 4000, 6000, 15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించింది.ప్రతి అర్హుడైన వృద్ధుడు, వితంతువు, వికలాంగుడు కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా పొందుతున్నారు.పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ పింఛను కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి ఆదుకుంటున్నాం. కన్నీళ్లు తుడిచి ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల జీవితాలను సుస్థిరం చేయడం,వారికి కనీస అవసరాల భరోసా కల్పించడం మన కూటమి ప్రభుత్వ ధ్యేయం.పింఛన్ అర్హత కలిగినవారు లబ్ధి పొందే వరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి,సంక్షేమ పాలన ఫలితంగా ప్రతి ఇంటికి సంతోషం చేరుతోంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మక్కెన సాగర్, పెనుముచ్చు రమేష్,మేడా రమణ,పొదిలి కోటేశ్వరరావు, పెనుముచ్చు కరుణాకర్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై త్రీ టౌన్ పోలీసుల ఉక్కుపాదం



**తెనాలి, మేజర్ న్యూస్:**పట్టణంలోని త్రీ టౌన్ పరిధిలో ఆక్రమణలపై సీఐ సాంబశివరావు చర్యలు చేపట్టారు. చెంచుపేట, మారీసుపేట తదితర ప్రాంతాల్లో ఆయన గత కొద్ది రోజులుగా పర్యటిస్తూ ఆక్రమణలపై దృష్టి సారించి వాటిని తొలగించాలని వారిని ఆదేశించారు. అయినప్పటికీ వారిలో చలనం లేకపోవడంతో సీఐ తనదైన శైలిలో చర్యలకు ఉపక్రమించారు. చెంచుపేట ఉమేష్ చంద్ర విగ్రహం రోడ్డుకిరువైపులా ఉన్న అక్రమంగా తొలగింపు ప్రక్రియ సోమవారం చేపట్టారు. మురుగుకాల్వ దాటి రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న సామగ్రిని అక్కడ నుండి తరలించారు. జేసీబీ సహాయంతో ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు. కొందరు వ్యక్తులు ఆక్రమణల ద్వారా సంపాదనే లక్ష్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. వారికి తమదైన శైలిలో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజల క్షేమం మరచి రోడ్లపై బిర్యానీ సెంటర్లు, కార్ల షెడ్లు, పండ్ల వ్యాపారాలు తదితర వ్యాపారాలు నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గత కొద్ది రోజుల క్రితం వారిని తొలగించాలని ఆదేశించినా చలనం లేకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు సీఐ సాంబశివరావు తెలిపారు. శనివారం మారిసుపేట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపు చేపట్టినా చెంచుపేట ఆక్రమణ దారులు స్పందించకపోవడంపై మండిపడ్డారు. త్రీ టౌన్ పరిధిలో ఇప్పటికైనా ఆక్రమణలు స్వచ్చందంగా తొలగించాలని లేకుంటే తామే తొలగించి చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని సీఐ సాంబశివరావు హెచ్చరించారు.

# చిలువూరు గ్రామంలో పెన్షన్ల పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్:**దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ షేక్ జబీన్ పాల్గొని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు .మండలంలోని మొత్తం 9036 పెన్షన్లకు గాను మూడు కోట్ల 85 లక్షల 55వేల 500 రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు., ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యం ,ఎంపీటీసీ చిలువూరు మరియు రోజమ్మ ,పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య ,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి. నిజాముద్దీన్ ,వి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎం. శరత్, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ బాలికో న్నత పాఠశాల విద్యార్థినికి నగదు అందజేత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికోన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న గొర్రెపాటి విష్ణు ప్రియ ను అభినందించి నగదును అందజేశారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలో మంగళగిరి నియోజకవర్గంలో తృతీయ స్థానం పొందినందుకు విష్ణుప్రియను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి , ఉపాధ్యాయుల బృందం అభినందించారు .నియోజకవర్గ స్థాయిలో తృతీయ స్థానం పొందినందుకు పద్మాన్ ఫౌండేషన్ నగదును అందజేసి అభినందించారు .ఈ మేరకు ఫౌండేషన్ అందజేసిన నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభాదేవి ,ఉపాధ్యాయుల బృందం విష్ణుప్రియకు అందజేసి అభినందించారు.

# అధ్యాపకులకు ఆటవిడుపు దూరం

**తాడికొండ న్యూస్ :** మండల విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులకు ఆటవిడుపు దూరమైంది. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి,ఉపాధ్యాయులు మానసికంగా బలంగా ఉండటం కొరకు, ఒత్తిడిని జయించడం కొరకు, ఆటల పోటీలు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ టైం టేబుల్ ప్రకారం నవంబర్ 29, 30వ తేదీల్లో మండల స్థాయిలో, డిసెంబర్ 13,14 తేదీల్లో డివిజన్ స్థాయిలో,డిసెంబర్ 20, 21 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించాలి.కానీ మండల స్థాయిలో ఇప్పటివరకు ఆటల టీం లను ఏర్పాటు చేయలేదు. ఈ ఆటలు ఆడించడానికి మండలానికి5000/- నిధులు కూడా మంజూరు చేశారు. కానీ మండల విద్యాశాఖ ఈ బాధ్యత విస్మరించడంతో అధ్యాపకులు ఆటవిడుపు దూరమయ్యారు.దీనిపై విద్యాశాఖ అధికారిని టి ఇందిరను వివరణ అడగగా పోటీల నిర్వహణకు సిద్ధంగా ఉన్న క్రీడా సంబంధిత అధికారి సెలవులో ఉండటం వల్ల నిర్వహించలేకపోయామని ఆమె తెలియజేశారు.కారణం ఏదైనా అధ్యాపకులకు ఆటవిడుపు దూరమైనది.

# ఉప్పలపాడు గురుకుల పాఠశాలలో సిబ్బంది నిర్లక్ష్యం






**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గంలోనే నూజండ్ల మండలం ఉప్పలపాడు లోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థినుల తల్లి తండ్రుల నుంచి విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి... ఆదివారం పాఠశాల లోని భోజనశాల లోకి కుక్కలు వచ్చి మజ్జిగ తాగుతున్నా సిబ్బంది పట్టించుకోలేదని, కుక్కలు తాగిన మజ్జిగ పిల్లలు తాగాలా అని విద్యార్థినిల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అందుబాటులో ప్రిన్సిపాల్ ఉండదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఉప్పలపాడు గురుకులం పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సుమారు 600 మంది విద్యార్థిని లు విద్యను అభ్యసిస్తున్నారు. వారందరు అక్కడ వసతి గృహంలో ఉంటుంటారు. పాఠశాలలో సుమారు 30 మంది ప్రిన్సిపాల్ తో సహ సిబ్బంది ఉన్నారు. ప్రిన్సిపాల్ కు మరికొంత మంది సిబ్బందికి పాఠశాల లోనే వసతి గృహాలు ఉన్నాయి. పాఠశాల అనంతరం విద్యార్థినుల పరిరక్షణ కోసం ప్రిన్సిపాల్ తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలని ప్రభుత్వ నిబంధనలు. ప్రిన్సిపాల్ ఈ పాఠశాలలో విధుల్లో చేరి సుమారు రెండు సంవత్సరాలు అవుతుందని సమాచారం... ఆమే ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన నుంచి నేటి వరకు కూడా ఆమే పాఠశాల ముగిసిన అనంతరం పాఠశాలలో ఉండకుండా గుంటూరు వెళుతున్నారని విద్యార్థినిల తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఉమొంథా తుఫాన్ సమయంలో కూడా గుళ్లకమ్మ ఉధృతి దాటికి పాఠశాల లోని బోరు చెడిపోయి, నీటి కోసం సుమారు 15 రోజులు విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కూడా ప్రిన్సిపాల్ సరిగ్గా అందుబాటులో లేకుండా గుంటూరు వెళ్లినట్లు సమాచారం. పాఠశాలలో విద్యార్థినుల పట్ల ప్రిన్సిపాల్ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని, విద్యార్థినుల తల్లి తండ్రుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి... ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన

**మాచవరం , మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రసాద రావు అన్నారు. జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ కలుషిత ఇంజక్షన్లు రక్తమార్పిడి ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందని ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం మాచవరం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్వేష్, ఎంపీహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి

**మాచర్ల మేజర్ న్యూస్:** ప్రతినెల ప్రభుత్వం ఒకటో తారీఖున ఇచ్చే పెన్షన్ కార్యక్రమంలో యాగంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 30 రూపాయలతో మొదలుపెట్టిన పెన్షన్ కార్యక్రమం ఈరోజు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, 4000 రూపాయలు, 6000 రూపాయలు, గరిష్ఠంగా15 వేల రూపాయలు ఇస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు రైతు భరోసా, అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## ప్రఖ్యాతిగాంచిన అపోలో టైర్స్ కంపెనీకి తిరుమల కళాశాల విద్యార్థుల ఎంపిక

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** అపోలో టైర్ కంపెనీ వారు ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాల విజయవాడ నందు పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. తిరుమల కళాశాల నుండి 10 మంది విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపికలో భాగంగా నిర్వహించిన వ్రాత పరీక్ష పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులు పర్సనల్ ఇంటర్వ్యూలు ద్వారా ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు కంపెనీ ప్రతినిధులు ఫలితాలలో వెల్లడించారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఈ ఈ ఈ బ్రాంచ్ కి చెందిన వారు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వార్షిక వేతనం 3 ఎల్ పి ఏ ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు ముగ్గురు అపోలో టైర్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో మా కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు 3 లక్షల ప్యాకేజీకి అర్హత సాధించడం చాలా ఆనందదాయ కమని తెలిపారు ఎంపిక అయినా విద్యార్థులను అభినందించారు. ఇటువంటి పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడానికి తిరుమల కళాశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ప్రత్యేక శిక్షణ కారణమని దీనికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం సాంబశివరావు నీ కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తమకు కంపెనీ స్పెసిఫిక్ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగపడు తుందని హర్షవ్యక్తం పరిచారు.



# శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన కార్పొరేటర్లు



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావు ని జనసేన పార్టీ గుంటూరు కార్పొరేటర్లు మరియు జిల్లా నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసినారు. ఈసందర్భంగా గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ మొదటి నుండి శివ శ్రీనివాసరావు జనసేన పార్టీ అభివృద్ధి కోసం అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తూ అప్పగించిన బాధ్యతలను క్రమం తప్పకుండా నిర్వహించి ఆదినాయకుని మదిలో నిలిచిపోయారని అన్నారు. గుంటూరు పట్టణ కార్పొరేటర్లు మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ కల్గిన జనసైనికునివలే ప్రతి పార్టీ సమావేశాన్ని ఏలాంటి అలజడులు లేకుండా సాఫీగా సమావేశం ఏర్పాటు చేసి అందరిని ఒకే కుటుంబం లాగా నిర్వహించడం , అన్ని తానై శాంతి యుతంగా సభలను విజయవంతం చేయాలని సంకల్పంతోటి పనిచేయడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి డేగల లక్ష్మణ్ 13వ డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, గుంటూరు 16 వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, 18 వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, 8వ డివిజన్ కార్పొరేటర్ యర్రి ధనలక్ష్మి ,56వ డివిజన్ కార్పొరేటర్ అయిసెట్టి కనకదుర్గా , 47 వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి , గుంటూరు పట్టణ కార్యదర్శి కలగంటి త్రిపుర కుమార్, లీగల్ సెల్ నాయకులు బోడాల అశోక్, జనసేన పార్టీ నాయకులు చెవిటి గంటి కిరణ్, యర్రి సాయి, అయిశెట్టి శ్రీనివాసరావు, యర్రంశెట్టి సూరి, దాసరి వాసు, యర్రగోపుల జయదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడుకు ఘన సన్మానం

**మాచర్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికై మాచర్ల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా, స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏచూరి శివ ఎల్లప్పుడూ కృషి చేస్తుంటారు. రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జర్నలిస్ట్ సంఘీభావానికి ప్రతీక అని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు చేరేలా, అక్రిడిటేషన్, ఇన్సూరెన్స్, సేఫ్టీ, ప్రొటెక్షన్ తదితర అంశాల్లో ఆయన పోరాటాన్ని వారు ప్రశంసించారు. మాచర్లలో మీడియా అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని అధ్యక్షుడు ఏచూరి శివ హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో మాచర్ల ప్రాంతానికి చెందిన అనేకమంది ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చేయాలి

**- ఎస్పీకి విన్నవించిన ఎమ్మెల్యే బూర్ల**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బొర్రా రామాంజనేయులు సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం గ్రామానికి చెందిన తిరుమల ఎంటర్ప్రైజెస్ యజమాని అన్నపురెడ్డి నాగిరెడ్డి పురుగు మందుల వ్యాపారం గత 20 సంవత్సరాలు గా చేస్తున్నాడు. పాతమల్లయపాలెం, ప్రత్తిపాడు, గింజుపల్లివారిపాలెం, కోయవారిపాలెం, మరియు పరిసర గ్రామాలలో సుమారు 160 మంది రైతులు వద్ద సుమారు రూ. 40 కోట్ల పైచిలుకు రొక్కాన్ని రైతులకు ఎగవేశాడు, వ్యవసాయాన్ని అవసరమైన పురుగుమందులు కొనుగోలు చేయుచ్చు వారి పంట దిగుబడులను ఆయనే కొనుగోలు చేయుచు మరియు రైతులు వద్ద నమ్మబలికి ఆ మొత్తాన్ని కాజేశాడు. రైతులకు నగదు తిరిగి చెల్లించకుండా ఆయన పేరు మీద ఉన్న స్థిరాచరాస్తులను బినామీ పేర్లపై మళ్లించి రైతులందరినీ అడిగిన వారిని ఎదురు కేసులు బనాయిస్తూ గత ప్రభుత్వంలో అధికారుల సహాయంతో రైతులకు ఎగనామం పెట్టడం జరిగింది. అందువల్ల రైతాంగం తీవ్ర ఆందోళన ఉన్నందున వారందరూ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు దృష్టికి తీసుకురావడంతో ఆయన ఎస్పీ ని కలిసి రైతుల పరిస్థితిని వివరించి వారికి తగు న్యాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలనేది టీడీపీ సిద్ధాంతం

- ❖ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- ❖ వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశాం
- ❖ మండల పార్టీ అధ్యక్షులతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం
- ❖ మనం సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి
- ❖ ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి
- ❖ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి





**మంగళగిరి మేజర్ న్యూస్ :** గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా ఎదగాలనేది పార్టీ సిద్ధాంతం, విధానం. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులకు శిక్షణా తరగతుల్లో భాగంగా "కాఫీ కబుర్లు" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది యూనివర్సిటీ లాంటిది. 2012లో మంత్రి నిమ్మల రామానాయుడు మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా పనిచేయాలనేది పార్టీ సిద్ధాంతం, విధానం. పార్టీ లేకపోతే మనం ఎవరం లేము. మనకు గుర్తింపు, గౌరవం దక్కుతున్నాయంటే కారణం తెలుగుదేశం పార్టీ. ఈ విషయాన్ని విస్మరించకూడదు. పార్టీ అనేది సుప్రీం.



### పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

మండల పార్టీ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా మిమ్మల్ని నియమించింది పార్టీ. ప్రజలు మిమ్మల్ని ఎంచుకున్నారు కాబట్టి పార్టీ నియమించింది. పార్టీకి నిబద్ధతతో పనిచేయాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి. పార్టీ కుటుంబం లాంటిది. చిన్న, చిన్న సమస్యలు సహజం. పార్టీలో సంస్కరణల కోసం నేను రెండేళ్లు పోరాడాను. ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ తూచా తప్పకుండా సదరు నిర్ణయాలను పాటించాలి. పార్టీ నేతలు అలక వీడాలి. సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకురావాలి.

### స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి

వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశాం. గతంలో ఒక్క అనంతపురం జిల్లాలోనే 67 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారు. సైకో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. మనం సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అందరం ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేయాలి. అప్పుడే విజయాలు సాధిస్తాం. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథులతో కలిసి కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి. అహంకారం వద్దని ప్రజలు చెబుతున్నారు. మనం ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి.

### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

వారంలో ఒకరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటాను. సమయం కేటాయిస్తాను. మీ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం. ప్రతిఒక్కరు 'మై టీడీపీ' యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడం జరుగుతుంది. పెన్షన్ పంపిణీ, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాలి. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పెన్షన్లు ఇవ్వడం లేదు. చేసే పని చెప్పుకోవాలి. ఓర్పు, సహనంతో ప్రజలతో మమేకం కావాలి. పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. జీవితాంతం నేర్చుకోవాలనే ఆలోచన వస్తే విజయవంతం అవుతాం. కష్టం లేనిదే ఫలితం రాదు. నేను పాదయాత్ర చేయడం వల్లే ఈ స్థాయికి వచ్చా. అందరూ కష్టపడాలి. అప్పుడే ఫలితాలు వస్తాయని మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు.

మొదటి రోజు శిక్షణ తరగతుల కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వంద మంది వరకు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకుముందు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నాలుగు విభాగాలుగా విభజించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రులు ఎన్.అమర్ నాథ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష వారికి పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, మండల పార్టీ అధ్యక్షుల విధులు, బాధ్యతలపై మార్గదర్శనం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు నివేదించారు.

# ఈ నెల 6, 7 తేదీల్లో బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ సాంస్కృతిక మహోత్సవం

## ప్రముఖ సినీ నటులు బ్రహ్మానందంకు జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారం



**తెనాలి మేజర్ న్యూస్ :** బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ 20 వ తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవం స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు తెలిపారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో సోమవారం బొల్లిముంత ఫౌండేషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6, 7 తేదీల్లో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 7 వ తేదీన ప్రముఖ సినీ నటులు కె బ్రహ్మానందంకు బొల్లిముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారం తో పాటు రూ. 1 లక్ష నగదు పారితోషికం అందించనున్నట్లు చెప్పారు. 6 వ తేదీన అంతర్జాతీయ రంగస్థల దిగ్గజం గుమ్మడి గోపాలకృష్ణకు విశిష్ట రంగస్థల కళాపురస్కారంతో పాటు రూ. 25 వేలు నగదు పారితోషికం అందించనున్నట్లు చెప్పారు. బొల్లిముంత శివరామకృష్ణ విశిష్ట సాహితీ పురస్కారం, రూ. 25 వేలు పారితోషికం ప్రజా సాహితీ పత్రిక సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత కాలంలో పిల్లలకు భాషపై ఆసక్తి తగ్గుతున్నదన్నారు. సైన్స్ వైపు మరలుతున్నారని దానితో పాటు దేశ సాంస్కృతిక కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మైత్రీ హాస్పటల్ ఎండీ డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్ మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ కళల కాణాచిలో గత వైభవాన్ని చాటిచెప్పేలా తెలుగు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 20 ఏళ్లుగా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఫౌండేషన్ కార్యదర్శి చందు సుబ్బారావు మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 6 వ తేదీన తెలుగు సాహిత్యం వ్యక్తిత్వ వికాసం పై కేంద్ర సాహిత్యం అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫసర్ నారిశెట్టి వెంకటకృష్ణారరావు, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావులు ప్రసంగిస్తారని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల కవుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు చెప్పారు. నంది పురస్కార గ్రహీత సైదా బృందంచే జుగల్ బందీ కార్యక్రమం ఉంటుందన్నారు. విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ బృందంచే భువన విజయం సాహితీరూపం నిర్వహిస్తామని చెప్పారు. 7 వ తేదీన తెనాలి కూచిపూడి కళాకారిణులతో మహానాట్య సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. విభిన్న రంగాల్లో పనిచేస్తున్న వారితో పాటు కళారంగ ప్రముఖులకు సత్కార కార్యక్రమ జరుగుతుందని చెప్పారు. అనంతరం కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొల్లిముంత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లిముంత కృష్ణ, వీజీకే ఫౌండేషన్ కార్యదర్శి తుమ్మల కిషోర్ బాబు, ధను మీడియా ఎడ్వైజర్ మైనేని రాఘవ, కనపర్తి బెన్హర్, ఈవో హరిప్రసాద్, వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు, ప్రియదర్శిని కళాశాలల ప్రిన్సిపాల్ చింతల శ్రీనివాస్, కనపర్తి రత్నాకర్, తన్నీరు శంకర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా

## ఇంటింటికి తిరిగి పింఛన్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందిస్తున్నామని, పేద వర్గాల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా దోహదపడుతోందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో 10వ సచివాలయం నందు 487 మంది లబ్ధిదారులకు రూ.21.02ల లక్షల నగదును పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఆర్థిక భరోసా సద్వినియోగం చేసుకోండి

## - ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి మేజర్ న్యూస్ :** పేద వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుందరయ్య నగర్, చెంచుపేట తదితర ప్రాంతాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధం కూటమి ప్రభుత్వం పింఛన్లను అందిస్తున్నదన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నాగరాజు కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న కూటమి నాయకులు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన పులిపొంగు నాగరాజు కుటుంబానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూటమి నాయకులు ఆర్థిక సాయం అందించారు.శ్రీనగర్ ఎస్సీ కాలనీ కి చెందిన నూకరాజు (26) డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం పని నిమిత్తం మిర్యాలగూడ వెళ్తుండగా రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన నూకరాజు ను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జి జి హెచ్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు.సోమవారం మృతదేహాన్ని సందర్శించిన కూటమి నాయకులు మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యే యరపతినేని దృష్టికి తీసుకువెళ్లగా ఆర్థిక సాయం అందించాల్సిందిగా నాయకులకు సూచించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శ్రీనగర్ మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు, గోగినేని నరేంద్ర లు నాగరాజు కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు నగదు ను మృతుడి భార్య కు అందజేశారు.అనంతరం మృతదేహానికి నివాళులు అర్పించారు.కార్యక్రమం లో మందా బెంజమిన్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## విజయ వంతంగా ముగిసిన హిందూ ఫార్మసీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** స్థానిక అమరావతి రోడ్డు నందు గల హిందూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా సంస్థ (ఎన్ ఎస్ ఎస్) తరఫున నవంబర్ నెల 24 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు జొన్నలగడ్డ గ్రామం లో వివిధ సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వి. నాగభూషణం తెలియచేశారు. మొదటి రోజున ఉచిత వైద్య శిబిరం, రెండవ రోజున సీజన్ మార్పుతో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ, చికిత్సా విధానం, మూడవ రోజున ఆత్మ నిర్భర్ భారత్ పై అవగాహన, నాలుగవ రోజున ప్లాస్టిక్ సంచుల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు, ఐదవ రోజున చిన్న పిల్లలకు వేయించ వలసిన వివిధ టీకాలు, వాటి ప్రాముఖ్యత, ఆరవ రోజున ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ దివ్య తేజో మూర్తి పాల్గొని జాతీయ సేవా సంస్థ ఆశయాలు గురించి విద్యార్థులకు తెలియచేశారు. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ పై అవగాహన కలిగి ఉండాలని జాతీయ స్థాయిలో అమలు చేస్తున్న వికసిత్ భారత్ లక్ష్యాలను, రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న విజన్ 2047 లక్ష్యాలను తెలుసుకొని అవి సాధించటానికి తమ వంతు కృషి చేసి తమ కుటుంబానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. చివరి రోజున ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాడి. డైరెక్టర్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య , ఫార్మసీ ప్రాక్టీసు డిపార్టుమెంటు హెచ్.ఓ.డి డాక్టర్ ఎన్ హేమ కుమార్, తదితర అధ్యాపకులు,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఈశ్వర కాలేజ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ యూనిట్ ఆద్వర్యంలో వారం రోజుల స్పెషల్ క్యాంప్ లో భాగంగా కనపర్రు గ్రామంలోసోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి నాగమల్లేశ్వర రావు తెలియజేసారు. ముఖ్య అతిథిగా కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుఐ. మోహన రెడ్డి పాల్గొని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ఆవశ్యకతను మరియు దానిని గురించిన పూర్తి సమాచారాన్ని విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు వివరించి చెప్పారు. ఎయిడ్స్ మహమ్మారిని ఎదుర్కోవాలంటే తీసుకోవాల్సిని జాగ్రత్తలు గురించి ఎలా సంక్రమిస్తుందో మరియు రాకుండా పాటించా ల్సిన నియమాలను వివరించి చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై ప్రజలకు మరియు విద్యార్ధు లకు ఉన్నది అపోహ మాత్రమేనని అంటువ్యాధి కాదని తెలిపారు. ఈ జబ్బు వచ్చిన వారు క్రమమైన మందులు సమతుల ఆహారం తీసుకోవడండం ద్వారా వారియొక్క జీవిత కాలాన్ని పెంపొందించు కోవచ్చునని పేర్కొన్నారు. హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై ప్రజలలో ఉన్న భయాలను మరియు అపోహలను తొలగించేందుకు ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ విద్యార్థులు కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీని గ్రామస్తుల సహకారంతో నిర్వహించామని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల టీచర్లు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు, జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల విద్యార్థులు మరియు కనపర్రు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారాన్ని సత్వరమే పూర్తి చేయండి. జిల్లా రెవెన్యూ అధికారి మురళి





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళి అన్నారు. సోమవారం నరసరావుపేట లోని కలెక్టరేట్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి మురళి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి 112అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మురళి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశిం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధా న్యతగా పూర్తి చేయాలన్నారు. ఆర్డీఓలు జిల్లా అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించాలని ఆయా మండలాలకు వెళ్ళినప్పుడు గ్రీవెన్స్ జాబితా సిద్ధంగా ఉంచాలని అధికారులకు చెప్పాలని ఆర్డీవోలు జిల్లా అధికారులు ఒకటి రెండు అర్జీలను స్వయంగా తనిఖీ చేయాలన్నారు. దీని ద్వారా గ్రీవెన్స్ నాణ్యత తెలుసుకుని ఫీడ్ బ్యాక్ అందించి యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసినప్పుడు అర్జీల పరిష్కారంలో నాణ్యత సరిగా లేదని తెలుసుకోవడం జరిగింది. ఆర్డీవోలు, జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంలో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తహసిల్దార్ లు వారి దగ్గరికి వచ్చిన గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించారా అనేది చూడాలని, దీనిపై దృష్టి పెట్టాలని, అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉందన్నారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తీసుకునేం దుకు వెనకాడమన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత మరింత పెంచాలని, కింది స్థాయిలో కొన్ని లోపాలు ఉన్నాయని, వారిని సరిదిద్దుకో వాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, క్షేత్రస్థా యి అధికారులు కలెక్టరేట్ నుంచి ఏ అర్జీ వచ్చినా వ్యక్తిగతంగా పరిశీలన చేసి పరిష్కరిం చాలని, వ్యక్తిగతంగా పరిశీలనకు వెళ్లకుండా ఉంటే చర్యలు తీసు కుంటామన్నారు. క్షేత్రస్థా యిలో సిబ్బందికి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులు తెలియజేయాల న్నారు. విఐపి, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన రిఫరెన్స్ లను పెండింగ్ లేకుండా పరిష్కరించా ల్సినవి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా తపాల్ లను పంపించడం జరుగుతోందని, రోజువారీగా వాటిని చూసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి లో విషాదం - సీనియర్ ఐఏఎస్ అధికారి చిన రాముడు కుమార్తె ఆత్మహత్య







నా బిడ్డను రాజేష్ ట్రాప్ చేసాడు తండ్రి చిన రాముడు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**గుంటూరు జిల్లా తాడేపల్లి లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి, ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన రాముడు కుమార్తె మాధురి సాహితీ భాయ్ (27) ఆత్మహత్యకు పాల్పడింది. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గనపల్లి తండాకు చెందిన రాజేష్ నాయుడు ను ఈ ఏడాది మార్చిలో కులాంతర వివాహం చేసుకుంది. రెండు నెలల కాపురం అనంతరం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. భర్త రాజేష్ నాయుడు తరచూ డబ్బుల కోసం భార్య మాధురి సాహితీ భాయ్ ని మానసికంగా హింసిస్తున్నాడు. భర్త హింసను భరించలేని భార్య గత రెండు నెలల క్రితం తన తల్లి లక్ష్మీబాయికి మెసేజ్ పంపింది. దీంతో తల్లిదండ్రులు తమ కుమార్తె ను తాడేపల్లి లోని తమ నివాసానికి తీసుకువచ్చారు. తన భర్త తీసుకు వెళతాడని రోజుల తరబడి ఎదురు చూసినా తీసుకువెళ్లకపోవడంతో మాధురి సాహితీ భాయ్ తీవ్ర మనో వేధనతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తాడేపల్లి లోని తన నివాస గృహం ఆవరణలోని బాత్రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సోమవారం ఉదయం గమనించిన తల్లిదం డ్రులు తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు హుటాహుటీన సంఘ టనా ప్రాంతానికి చేరుకుని మా ధురి సాహితీ భాయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. తాడేపల్లి తహశీ ల్దార్ సీతారా మయ్య సమక్షంలో మాధురి సాహితీ భాయ్ మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తాను అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు మాధురి సాహితీ భాయ్ ను రాజేష్ ట్రాప్ చేసి బలవంతంగా వివాహం చేసుకున్నాడని తండ్రి చిన రాముడు ఆరో పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమార్తె ది ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ కాదని, తానే దగ్గరుండి రిజిస్టర్ వివాహం చేయిం చానన్నారు. అబ్బాయి కుటుంబ సభ్యులకు నంద్యాల పోలీసుల సమక్షంలో వివాహం చేస్తానని చెప్పినా వద్దన్నారని తెలిపారు. అంతకుముందు కూడా మరో అమ్మాయిని ఇలానే చేశాడని, తర్వాత వారి ఊరిలో ఎంక్వయిరీ చేస్తే తెలిసిందన్నారు. రాజేష్ విలాసాలకు అలవాటపడి ఇలా అమ్మాయిలను మోసం చేస్తున్నాడని, తనతో పడని వారి బైక్‌లు, ఇతర వాహనాలను పెట్రోల్ పోసి తగలబెట్టడం అతడి హాబీ అని చిన రాముడు తెలిపారు.

## కాసు మహేష్ రెడ్డి పై ఎమ్మెల్యే జూలకంటి ఫైర్



**- మాచర్ల పిన్నెల్లి హత్యాకాండ గురించి నీకేం తెలుసు?**
**- విగ్రహాల దొంగకు మరో దోపిడి దొంగ తోడు అన్నట్లు కాసు స్క్రిప్ట్**

**మాచర్ల మేజర్ న్యూస్ :** అర్థంపర్థం లేని అసత్య ఆరోపణలు చేస్తూ కారు కోతలు కూస్తే నాలుక కోస్తామని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పై మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాగించిన హత్యాకాండ నీకేం తెలుసనని కాసును ఉద్దేశించి ప్రశ్నించారు. అన్ని వర్గాల పైన పిన్నెల్లి సోదర్లు సాగించిన దమనకాండకు అన్ని రుజువులు ఉన్నాయని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటే నీ సన్నాయి నొక్కులు ఏంటి అని నిలదీశారు. పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు పెట్టి ఇరికిస్తున్నారని నువ్వు మాట్లాడటం హాస్యస్పదమన్నారు. ఉన్నామ్ నరేంద్ర కేసులో య రపతినేని శ్రీనివాసరావుని ఎలా ఇరికించారని సూటిగా ప్రశ్నించారు. కాసు కన్వెన్షన్, మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నువ్వు చేస్తున్న సామాజిక దోపిడి, గోల్మాల్, అవినీతిపై సిబిఐ, ఈడి ఎంక్వయిరీ కోరుతామన్నారు. పిన్నెల్లి ఒక విగ్రహాల దొంగ అని ఈ దొంగకు సామాజిక దోపిడీదారుడైన కాసుల రెడ్డి తోడయ్యారని ఎద్దేవా చేశారు. మాచర్లలో జరుగుతున్న అభివృద్ధిపై కాసు, పిన్నెల్లి సిద్ధమా అని సవాల్ విసిరారు. దోపిడి దొంగకు వైసీపీలో జిల్లా అధ్యక్షుడు ఇవ్వటం శోచనీయం విమర్శించారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని, ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్లు చదవకుండా సత్యం గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో రసాయన వ్యర్థాల అవశేషాలు

- నీళ్ళ పై నీలం రంగులో పేరుకుపోయిన తట్టు
- భరించలేని దుర్గంధం
- ఆందోళన లో తంగెడ గ్రామ ప్రజలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహాశీల్దార్
- కారకులపై చర్యలు తీసుకుంటామని వెల్లడి



రంగు మారిన నీళ్ళు



కృష్ణా నది లో తేలియాడుతున్న రసాయనాల తట్టు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని తంగెడ గ్రామం వద్ద గల కృష్ణా నది లో గుర్తు తెలియని వ్యక్తులు కొద్ది రోజుల క్రితం ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలను రహస్యం గా నది లో వదిలారు. విపరీతమైన దుర్గంధం తో పాటు నీటిపై నీలం రంగులో రసాయనాల వ్యర్థాలు తట్టు గా నీటిపై తేలియాడుతుండటం తో చేపల పడవల వాళ్ళు గ్రామం లోని పెద్దలకు సమాచారం ఇవ్వగా, పెద్దలు వెళ్లి పరిశీలించగా భరించలేని దుర్గంధం తో పాటు చేతి మందం వ్యర్థాలు నది లో నీటిపై తేలియాడుతున్నాయని, ఆ దుర్వాసన దెబ్బ కు అక్కడ నిలబడలేకపోయామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక గ్రామం మొత్తానికి మంచినీటి సరఫరా నది నుండే నని, ఆ నీళ్ళు ఆ వాసన చూస్తే పొరబాటున కలుషితమైన ఆ నీటిని తాగితే మనుషులు చనిపోయే ప్రమాదముందని అనిపించిందని, ఆ రోజు నది నుండి వచ్చే నీటిని వినియోగించుకోవడం లేదని, గ్రామస్థులు తెలిపారు. ఎవరో రహస్యం గా రాత్రిళ్ళు పూట ఈ రసాయనాల వ్యర్థాలను నది లో వదిలి వెళ్ళుంటారని వారు అనుమానాలు వ్యక్తంచేశారు. దాచేపల్లి లోని నడికుడి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లోని రసాయన కర్మాగారాలు లేదంటే తెలంగాణ వైపు నుండి ఫ్యాక్టరీలకు సంబంధించి ఈ వ్యర్థాలను ఇక్కడ పారబోసి ఉండొచ్చు అనే అభిప్రాయాలను గ్రామస్థులు వ్యక్తం చేశారు. ఒక పక్కన దాచేపల్లి లో ఉన్న రసాయన కర్మాగారాల వలన ఆ ప్రాంతం చుట్టు పక్కల రెండు కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితమై ఆ నీటిని ఎవరూ వాడటం లేదని తెలిపారు. ఇంత దురాగతానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తంగెడ గ్రామస్థులు అధికారులను కోరారు.

ఇదిలావుండగా గత రెండు రోజులుగా తంగెడ ఘటన వార్తల్లో చోటు చేసుకోవడం తో దాచేపల్లి తహాశీల్దార్ గోగసాని శ్రీనివాసరావు సోమవారం కృష్ణా నది లో రసాయనాలు కలిపిన ప్రాంతాన్ని పరిశీలించారు. గత రెండు రోజులతో పోలిస్తే రసాయన వ్యర్థాల కలుషితం కొద్దిగా తగ్గినట్లు కనపడుతుందని, ఈ రసాయనాలు కలిసిన నీటిని గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ కు పంపించి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని, ల్యాబ్ పరీక్షల ద్వారా ఏ రసాయన కర్మాగారం, ఫ్యాక్టరీల కు చెందిన వ్యర్థాలో గుర్తించి పోలీసులతో కలిసి విచారణ నిర్వహించి తగు చర్యలు నిమిత్తం కలెక్టర్ కు నివేదిక అందిస్తామని తహాశీల్దార్ తెలిపారు. ఖచ్చితం గా బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతమంతా క్లోరినేషన్ చేసామని, కలుషితమైన నీటిని తొలగిస్తామని అప్పటి వరకు గ్రామస్థులకు ఇతర ప్రత్యామ్నాయల ద్వారా మంచినీరు అందిస్తామని తహాశీల్దార్ తెలిపారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్ శ్రీనివాసరావు

## తేమ శాతాన్ని బట్టి వరికి మద్దతు ధర

### – వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రైతు సోదరులు కోసిన వరి పంట లో తేమశాతం 17% ఉన్నప్పుడు మాత్రమే కనీస మద్దతు ధర 75 కేజీలకు రూ.1790 లు లభిస్తుందని ముప్పాళ్ల మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలో వరి కోతలు ప్రారంభం కావడంతో గోళ్ళపాడు లో కోసిన వరి పంటను మండల జి డి సి ఎస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఒ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో తమ వరి పంటను అమ్ముకోవాలని అనుకున్నవారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ ఏ ఈ ఓ ఎన్ శేషు బాబు, జిడిసిఎస్ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకురాలు చాందినీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొలనుకొండలో ఎయిడ్స్ డే ర్యాలీ




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొలనుకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ సంస్థ, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఏఎన్ఎం జి.లక్ష్మి మాట్లాడుతూ ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధిగా భావించబడిన హెచ్ఐవీ గత రెండు దశాబ్దాల్లో వైద్య రంగం సాధించిన పురోగతి తో పూర్తిగా మారిపోయిందన్నారు. నేడు హెచ్ఐవీ ఒక దీర్ఘకాలిక నిర్వహించదగిన ఆరోగ్య పరిస్థితి గా పరిగణిస్తున్నారని తెలిపారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ప్రతినిధి అత్తోట పోతురాజు మాట్లాడుతూ పూర్తి చికిత్స అందుబాటులో లేకపోయినా వైరస్ పై కట్టడి సాధ్యమైందన్నారు. సకాలంలో పరీక్షలు, క్రమం తప్పకుండా చికిత్స చేయించుకుంటే హెచ్ఐవీ సోకిన వారు పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపగలరన్నారు. హెచ్ఐవీ సోకిన వారు రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం పాలు, గుడ్డు లాంటి పౌష్టికాహారం తినడం వల్ల జీవన ప్రమాణం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో గుడ్ షెఫర్డ్ సిబ్బంది ఎం సుశీల, ఆషా వర్కర్ బి. యోగిత పూర్ణ, స్కూల్ హెచ్ఎం ఎ.విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గోగులపాడు, కొనకంచివారిపాలెం గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం గోగులపాడు కొనకంచివారిపాలెం గ్రామంలో రైతన్నా మీకోసం మన మంచి ప్రభు త్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనస భ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. కొనకంచివారిపాలెం గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించడానికి వ్యవసాయ సాంకేతికతలు మార్కె టింగ్ సదుపాయాలు మరియు ఆర్థిక సహాయం వంటి అంశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన మంచి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కొనకంచివారిపాలెం గ్రామ రైతులకు అందరికీ ప్రయోజనం చేకూరాలని ఆశిస్తున్నాను. వ్యవ సాయ రంగంలో ఆధునిక సాంకేతికతలు అమలు చేసి, వారి ఆదాయాన్ని పెంచడానికి మేము కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మండల అధికారి మరియు స్థానిక రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు. రైతులు తమ సమస్యలు అవసరాలు వివరించగా శాసనసభ్యుడు వాటికి త్వరిత పరిష్కారాలు కనుగొనడానికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా సాగునీటి సమస్యలు ఆవిష్కరణలకు సహాయం మరియు మార్కెట్ లింకేజ్‌లపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాచవరంలో 94 పెన్షన్లు పంపిణీ

### – ఎంపీడీవో



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం 94 శాతం పూర్తి అయిందని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ పొందుతున్న వారు చనిపోతే వారి భార్యలకు ఫౌజ్ కొత్త పెన్షన్లను మాచవరంలో అందజేశామని పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా శరవేగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నామని లబ్ధిదారులకు బయోమెట్రిక్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమం తురకపాలెం లో టిడిపి మండల తెలుగు యువత షేక్ అస్సాన్వలి, మాచవరంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, నీటి సంఘం డిసి మాజీ చైర్మన్ పుసులూరి రామయ్య టిడిపి సీనియర్ నాయకులుఎలిసెట్టి నాగేశ్వరరావు టిడిపి నాయకులు పంచాయతీ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహం స్మృతి వనం ఏర్పాటు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని శాఖమురు గ్రామం నందు పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం స్థలం కేటాయించిన సంగతి విదితమే. 2026 మార్చి 16న పొట్టి శ్రీరాములు 125 వ జయం తి వేడుకలలో భాగంగా ప్రభు త్వం కేటాయించిన స్థలంలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 58 అడుగుల కాంస్య విగ్రహం స్మృతి వనం, మ్యూజియం, లైబ్రరీ, ఏర్పాటు చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ అన్నా రు. ఈ కార్యక్రమనికి ఆర్యవైశ్య నాయకులు విరివిగా నిధులు ఇవ్వాలని దూండి రాకేష్ పిలుపునిచ్చారు. నరసరావుపేట లోని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం మరవలేనిదని, కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు ఇచ్చిన మాట ప్రకారం స్థలం కేటాయింపు చేయడం అమరజీవి మరియు ఆర్యవైశ్యుల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని సూచిస్తుంది. ఆర్యవైశ్య సామాజిక వర్గం అంటే తనకి ఎనలేని అభిమానమని ఆర్యవైశ్యుల పిలుపు అరవిందబాబు గెలుపు అనే నినాదంతో తాను ముందుకి వెళ్లి విజయం సాదించానని అన్నారు. స్మృతి వనానికి అంద రూ సహకరించాలని అన్నారు. పల్నాడు జిల్లా ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రబుత్వం వచ్చాక స్మృతి వనంకి స్థలం కేటాయింపు పొట్టి శ్రీరాములు జయంతి వర్ధంతి ప్రభుత్వం నిర్వ హించేలా స్థలం ఇవ్వడం వాసవి అమ్మవారికి పట్టువస్త్రాలు ప్రభుత్వ లాంఛనాలతో అందిం చడం. పెనుగొండ పట్టణానికి వాసవి పెనుగొండ గా నామకరణం చేసే విధంగా ఆడుగులు వేయ డం యావత్ ఆర్యవైశ్య జాతి హర్షిస్తూ కృతజ్ఞ తలు తెలుపుతుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా శివ, అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొత్తమాసు మెహర్, ఐనవోలు సాంబశి వరావు, పెరుమాళ్ళ సత్యనారాయణ, తడికమళ్ళ బాల, ఆంజనేయులు, కోట వెంకటేశ్వర్లు, కొత్తూరి హనుమంతరావు, సుబ్బారాయుడు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పోటీల్లో గెలుపొందిన విద్యార్థు నులకు బహుమతులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన మొహింది పోటీల్లో పాల్గొన్న విద్యార్థు నులకు బహుమతులను గ్రంథాలయ అధికారి బి .జ్యోతి అందజేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన ,డిబేట్, క్విజ్ , పోటీల్లో గెలుపొందిన విద్యార్థు నులకు సోషల్ ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి , ఉపాధ్యాయులు ,విద్యార్థు నులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలు గురించి అవగాహన సదస్సు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆక్స్ఫర్డ్ జూనియర్ కాలేజీ నందు. విద్యార్థిని, విద్యార్థులకుచట్టాలు నేరముల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా తొమ్మిది వందల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న గురజాల డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలు గంజాయి, ర్యాగింగ్ నిర్మూలించటం, వాటి పర్యవసానాలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు మత్తు పదార్థాలు గంజాయి వంటి వాటికి అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో వాటిని నిర్మూలించేటందుకు విద్యార్థులు తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియజేయవలసినదిగా ఆయన విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి జగదీష్ తో పాటు పిడుగురాళ్ల సిఐ యస్ వెంకట్రావు, ఎస్సై శివ నాగరాజు, పోలీస్ సిబ్బంది. పాఠశాల సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి:రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

ఏపి సాఫ్ట్ బాల్ సీనియర్ గర్ల్స్ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**విద్య తోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. నరసరావుపేట మండలం రొంపిచర్ల స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ సీనియర్ గర్ల్స్ టీం కు రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించటం జరిగింది.ఈ కోచింగ్ క్యాంప్ ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వలన మానసిక ఉల్లాసం కలిగితే,క్రీడల వలన శారీరక ఉపశమనం కలుగుతుందని అన్నారు.ఈ కోచింగ్ లో శిక్షణ పొందిన క్రీడాకారులు బాగా ఆడి ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావా లని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ సీనియర్ గర్ల్స్ టీం కు ఎంపిక అయిన క్రీడాకారులకు ఈ నెల 11వరకు కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఈ రాష్ట్రం తరపున ఈ నెల 15 నుండి 19 వరకు పశ్చిమ బెంగాల్ లో గల కొల్ కత్త లో జరిగే నేషనల్ టోర్న మెంట్ లో పాల్గొంటారని అన్నారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ టీం కు ఎంపిక అయిన క్రీడాకారులను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ పల్లెల వెంకటరత్నారెడ్డి, మాజీ సర్పంచ్ పదాల చక్రారెడ్డి, గ్రామ పెద్దలు పులుకూరి జగ్గయ్య, నెల్లూరి శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నరసరావుపేట లో వరల్డ్ ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ







◆ ఎయిడ్స్ డే ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు బాబు.

◆ కార్యక్రమంలో పాల్గొన్న పలు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు.

**నరసరావుపేట మేజర్ న్యూస్:**వరల్డ్ ఎయిడ్స్ డే -25 సందర్భంగా సోమవారం నరసరావుపేట లోని స్థానిక పి ఎన్ సీ కె ఆర్ కళాశాల నందు వరల్డ్ ఎయిడ్స్ డే -25 ను నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల కళాశాల విద్యార్థులు మరియు విద్యార్థినులు అవగాహన కోసం స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది మరియు కలజాతర ప్రదర్శన కూడ ప్రదర్శించడం జరిగింది.మొదటగా స్థానిక ఏం ఎల్ ఎ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు జెండా ఊపి ఎయిడ్స్ డే ర్యాలీ ను ప్రారంభించారు.ర్యాలీ స్థానిక పి ఎన్ సీ %ఆ% కె ఆర్ కళాశాలనుంచి మొదలై పల్నాడు బస్టాండ్ వరకు సాగింది మరల పల్నాడు బస్టాండ్ నుంచి మొదలై పి ఎన్ సీ %ఆ% కె ఆర్ కళాశాల ఆడిటోరియం వరకు జరిగింది.ఈ ర్యాలీ లో ఎస్ ఎస్ ఎన్, కృష్ణవేణి కాలేజీ,పి ఎన్ సీ కె ఆర్ కాలేజీ విద్యార్థిని మరియు విద్యార్థులు డీజే పాటల ద్వారా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే -25 డిసెంబర్ 1 న నిర్వహించడం జరుగుతుందని ఈ మంచి కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజలు మరియు కళాశాల విద్యార్థిని మరియు విద్యార్థులు లకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం మాత్రమే కాకుండా హెచ్ఐవి ఎయిడ్స్ తో మరణించిన వారికి సంతాపం తెలియజేయడం కోసం హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి తోడుగా ఉండాలని ఈ సందర్భం గా చెప్పడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేయడం మంచి శుభ పరిణామం అని చెప్పడం జరిగింది. ఎవరైనా హెచ్ఐవి గురి అయినట్లయితే ఎ ఆర్ టి కేంద్రాల ద్వార ప్రభుత్వం అందించే మందులు తీసుకోవాలని తద్వారా జీవిన కాలాన్ని పెంచుకోవచ్చని చెప్పడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి మాట్లాడుతూ ప్రజలందరు వ్యక్తిగతంగా హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చే మార్గాలు గురించి ప్రజలు తెలుసుకోవాలని జిల్లా లోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవి పరీక్ష చేస్తారని ఎవరికైనా హెచ్ఐవి పట్ల సందేహాలు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ సి టి సి కేంద్రాన్ని సందర్శించాలని తద్వారా హెచ్ఐవి పట్ల సందేహాలు మరియు అపోహాలు తీర్చు కావాలని చెప్పడం జరిగింది. గత ఏడాది ఉత్తమ పనితీరు కనబరచిన వారికి మరియు వరల్డ్ ఎయిడ్స్ డే కి సహకరించిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ కి సర్టిఫికెట్స్ మరియు మెమొంట్స్ ఇవ్వడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కోసం వివిధ కళాశాల విద్యార్థు లు మరియు విద్యార్థినులు చేసిన ప్రదర్శనలు అంద రినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమంలో జిల్లా లె ప్ర సి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మాధవి లత, స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, స్థానిక రెడ్ క్రాస్ యాజమాన్యం,వివిధ కళాశాల విద్యార్థులు మరియు విద్యార్థినులు మరియు వారి యాజమాన్యాలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిల్లా దిశ సిబ్బంది, జిల్లా ఎన్ ఏ సి పి సిబ్బంది,జిల్లా లోని టి ఐ ఎన్ జి వో ఓస్ సిబ్బంది,షేర్ ఇండియా, రీడ్స్ సి ఎస్ సి 2.ఓ మరియు, ఎస్ ఏ ఆర్ డి ఎస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలను పరిశీలించిన - వ్యవసాయ శాఖ సిబ్బంది



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలను, కోసి ఆరబెట్టిన వరి కల్లాలను వ్యవసాయ శాఖ ఏవో ఎం సంధ్యారాణి ఆదేశాలతో పి.పి.సి సిబ్బంది సందర్శించి రైతులతో మాట్లాడుతూ కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలను వెంటనే కంబైన్ హార్వెస్టర్ తో కోత కోసుకొని కోసిన ధాన్యమును ఎత్తైన ప్రదేశాల్లో భద్రపరచుకోవాలని, 2 నుంచి 4 రోజులలో కోయవలసిన పొలాలను ఒక వారం రోజులు పాటు వాయిదా వేయాలని రైతులకు సూచించారు. పిడుగురాళ్ల మండలంలోని 5 క్లస్టర్ల ద్వారా అన్నిరైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది.పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఆయా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలను సందర్శించి తమ పేర్లను పి పి సి పోర్టల్ నందు నమోదు చేయించుకోగలరు, తద్వారా టెక్నికల్ అసిస్టెంట్ రైతులను సంప్రదించి ధాన్యమును శాంపిల్ సేకరించి తద్వారా కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారు, కావున ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యమును సిద్ధం చేసుకోగలరు, గ్రేడ్ 'ఏ' ధాన్యము రకము కనీసం మద్దతు ధర ఒక క్వింటాకు రూ. 2389/- రూపాయలు కాగా 75 కేజీల బస్తా రూ. 1792 రూపాయలు అని రైతులకు తెలియజేశారు. రవాణా ఖర్చులు, గోనెసంచుల ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మిన ధాన్యం యొక్క నగదు 24 గంటల్లోపే రైతులు ఖాతా నందు ప్రభుత్వం జమ చేయబడుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గుత్తికొండ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, జాన్ అహ్మద్. జానపాడు వ్యవసాయ సహాయకులు గోపి, సల్మా, పిపిసి సిబ్బంది ఎస్.కె ఈసుబ్, విజయ్, కరాలపాడు వ్యవసాయ సహాయకులు దుర్గియాకుబ్,పి పి సి సిబ్బంది అంకారావు,ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ ఏర్పాటుకు కృషి :శాసనసభ్యులు - కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని గతంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరామని, సాధ్యమైనంత మేరకు త్వరితగతిన ఏర్పాటు కృషి చేస్తానని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణం ఆటోనగర్ నందు మిత్ర ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ రెండవ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ వారి సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.కన్నా మాట్లాడు తూ అన్నింటిని పరిశీలించి సమస్య లకు పరిష్కారం చూపిస్తానన్నారు. అవసరమైతే ఈ సమస్యను మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రముఖ వైద్యులు గోగినేనికి ఐఎంఏ నివాళి



తెనాలి, మేజర్ న్యూస్ :ప్రముఖ వైద్యులు గోగినేని హరిప్రసాద్ జయంతి వేడుకలు స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ గవిని రవి శంకరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ అఖిలేష్ మాట్లాడుతూ తెనాలి పరిసర ప్రాంత ప్రజలకు డాక్టర్ హరిప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు. తొలుత హరిప్రసాద్ చిత్రపటానికి పలువురు వైద్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కొమ్మినేని రమేష్ బాబు, కె అనిల్ కుమార్, జే వి సుబ్బారావు, కె శ్రీనివాసరావు, జి నరసింహారావు, ఎంవి సత్యనారాయణ, జి సాంబశివరావు, వి విశ్వమోహనరావు, కోటి నాగయ్య, వి శేషగిరిరావు, నిశాంత్ పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సామాజిక గౌరవం ఎస్సై పి అనిల్ కుమార్



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** విద్య ఉద్యోగాల కోసం మాత్రమే కాదని, విజ్ఞానం, సామాజిక గౌరవం కోసం దోహదపడుతుందని ముప్పాళ్ళ ఎస్సై పి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం గోళ్ళపాడు గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం( కేజీబీవీ) లో బాలికల విద్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎస్ ఓ, ఝాన్సీ స్పృహల్లత అధ్యక్ష వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..బాలికలు చట్టాలు, బాల్య వివాహాలు నిర్మూలన, చట్టాలు, బాలికల విద్యా హక్కు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. బాలికలు కనీస చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పేద విద్యార్థులకు హెల్ప్ ఫౌండేషన్ తరపున దాత సోమశేఖర్ అందించిన స్వెటర్స్ అందించారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ బాధ్యులు కంచర్ల బుల్లి బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అయోధ్యకు సంకల్ప ఉపవాస దీక్షా భక్తుడు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళగిరికి చెందిన భక్తుడు జొన్నాదుల బాలాజీ చేపట్టిన సంకల్ప ఉపవాస దీక్ష విరమించి సోమవారం ఆలయం నుంచి అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు హాజరై బాలాజీకి సంఘీభావం తెలిపారు. అనంతరం బాలాజీ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట కు 21 రోజులు సంకల్ప ఉపవాస దీక్ష చేపట్టారన్నారు. మోడీ చేపట్టిన దీక్ష ప్రేరణతో తాను మూడుమార్లు 9, 21, 27 రోజులపాటు దీక్ష చేపట్టానని, నాలుగోసారి మండలం పాటు దీక్ష చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. దీక్షలో కఠినమైన నియమాలు ఉంటాయని, దీక్ష తీసుకున్న వ్యక్తి కొబ్బరినీళు ్లు, నిమ్మరసం మాత్రమే తీసుకోవాలని, శరీరం సహకరించకపోతే రెండు అరటి పండ్లు తీసుకోవచ్చన్నారు. దీక్ష చేపట్టిన వారు కాషాయం షర్టు, తెల్ల లుంగీ, రాములవారి కండువా ధరించాలన్నారు. రెండు పూటలా రాములవారికి పూజలు నిర్వహించాలన్నారు. హిందూ ధర్మం కోసం ప్రధాని మోడీ ఎంతో కష్టపడుతున్నారని, ఆయన కోసం తాను కూడా ఈ సంకల్ప ఉపవాస దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురువు పీ కేశవాచార్యులు, అర్చకులు కోటేశ్వరరావు, కూటమి నాయకులు మోతుకూరి రవి, తాటిపాముల నాగరాజు, కట్టా కృష్ణ, తాటి వెంకటరావు, జొన్నకూటి శ్రీనివాసరావు, మాదల వెంకటేశ్వరరావు, కొమ్మ సుకుమార్, తాతా కోటయ్య, పండల దుర్గారావు, వెలగపూడి కిషోర్, మానెం సుబ్బారావు, బిట్రా అజయ్ కుమార్, గద్దె రాజరాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.